రిపోర్టర్లు కావలెను

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న 'తొలి సమయం' మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది. రిపోర్టర్లు కావాలి.

ఇంకెందుకు ఆలస్యం...

9000689544, 7569944360 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.



దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి : 02 సంచిక : 206 శనివారం 02-08-2025 ఎడిటర్ వేములఅయోధ్య రాములు పేజీలు : 6 వెల :5/-


## కెటీఆర్, జగదీష్ రెడ్డిలకు హైకోర్టులో భారీ ఊరట



హైదరాబాద్: ఫేక్ వీడియోలు సృష్టించి ప్రచారం చేశారని ఎంఎల్‌సి తీన్మార్ మల్లన్న(చింతపండు నవీన్) ఎంఎల్‌సి ఎన్నికల సమయంలో కెటిఆర్, జగదీష్ రెడ్డిపై ఫిర్యాదు చేయగా, మేడిపల్లి పోలీసులు అప్పట్లో కేసు నమోదు చేశారు. ఈ కేసు కొట్టి వేయాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, జగదీష్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. శుక్రవారం ఈ పిటిషన్లపై విచారణ చేపట్టిన ధర్మాసనం కెటిఆర్, జగదీష్ రెడ్డిపై నమోదైన కేసును కొట్టివేసింది. పోలీసులు తప్పుడు సెక్షన్లు నమోదు చేశారని, పోలీసులు నమోదు చేసిన సెక్షన్లకు ఎలాంటి ఆధారాలు లేవని కెటిఆర్, జగదీశ్వర రెడ్డి తరపున న్యాయవాది వాదనలు వినిపించారు. సుదీర్ఘ విచారణ అనంతరం ఫేక్ వీడియోలపై ఎలాంటి ఆధారాలు లేవని కేసును కొట్టివేస్తూ ధర్మాసనం తీర్పు వెలువరించింది.

## ఫార్మా భూముల్లో ఫాసిస్ట్ పడగ



హైదరాబాద్ : కాంగ్రెస్ అంటేనే మోసం, ద గా, నయవంచన అన్న నిజం ఫార్మా సిటీ భూముల వ్యవహారంతో మరోసారి తెలిసిందని బి ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె టిఆర్ విమర్శించారు. అధికారంలోకి వస్తే ఫార్మా సిటీని ర ద్దుచేసి భూములను తిరిగి ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభు త్వం, ఇతర అవసరాలకు వాటి ని మళ్లించడం అత్యంత నీచమైన చర్య అని మండిపడ్డారు. అధికారం ఉం దన్న అహంకారంతో ప్రజల అనుమతి లేకుండా భూముల సర్వే జరపాలనుకోవడం ఫాసిస్టు చర్య అని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మా భూము లు మాగ్గావాలె అని మర్లవడ్డ రైతులపై అక్రమ కేసులు పెడుతున్న రేవంత్ రాక్షసత్వాన్ని అడ్డుకుంటామని హెచ్చరించారు. ఫార్మా రైతులను నిలువునా ముంచి అనుముల అన్నదమ్ముల కోసమే ఫ్యూచర్ సిటీని రేవంత్ రెడ్డి నిర్మిస్తున్నారని కెటిఆర్ విమర్శించారు. అడుగడుగునా

మిగతా 2లో

## జర్నలిజం ముసుగులో

# అరాచకం



- క్షీణిస్తున్న జర్నలిస్టుల విశ్వసనీయతపై సీఎం రేవంత్ రెడ్డి ఆందోళన
- నిజమైన జర్నలిస్టులు ఆత్మపరిశీలన చేసుకోవాలని పిలుపు
- జర్నలిజం ముసుగులో కొందరు దేశద్రోహ కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఆరోపణ
- ప్రభుత్వ పనితీరుపై విమర్శలను స్వీకరిస్తామని, తప్పులు సరిదిద్దుకుంటామని వెల్లడి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "గతంలో జర్నలిస్టులను ఎంతో గౌరవించేవాళ్లం. వారి నుంచి సలహాలు, సూచనలు తీసుకుని ఎంతో హోంవర్క్ చేసి మాట్లాడేవాళ్లం. కానీ నేటి వింత పోకడల వల్ల ఆ పరిస్థితి మారింది. కొందరు సోషల్ మీడియా ముసుగులో పాకిస్థాన్ ఏజెంట్లుగా పనిచేస్తూ దేశ భద్రతకే ప్రమాదకరంగా మారుతున్నారు" అని హెచ్చరించారు. ఇలాంటి చర్యలను అరికట్టకపోతే సమాజానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని అన్నారు.ప్రజా సమస్యల పట్ల నిబద్ధతతో పనిచేసే పత్రికలకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. "మసాలా వార్తలు, గాసిప్‌లు రాసే వాణిజ్య పత్రికలకు దీటుగా 'నవ తెలంగాణ' పత్రికకు కూడా ప్రభుత్వ ప్రకటనలు సమానంగా ఇవ్వాలి" అని అక్కడే ఉన్న మంత్రికి ఆయన సూచించారు. ప్రజాపక్షం వహించే మీడియా సంస్థలను బ్యాలెన్స్ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో కమ్యూనిస్టుల పాత్రను ఆయన ఉప్పుతో పోల్చారు. "ఏ వంటకంలో ఎన్ని మసాలాలు వేసినా ఉప్పు లేకపోతే రుచి రాదు. అలాగే ప్రజా సమస్యలపై ఎర్రజెండా గొంతు వినిపించినప్పుడే ప్రజలకు నమ్మకం కలుగుతుంది" అని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం మంచి పనులు చేస్తే మైకులో చెప్పాలని, తప్పులు చేస్తే చెవిలో చెప్పకపోయినా పర్వాలేదని, పత్రికల్లో రాస్తే వాటిని స్వీకరించి సరిదిద్దుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. భవిష్యత్తులో కాంగ్రెస్, కమ్యూనిస్టులు కలిసి పనిచేస్తే ప్రజలకు మేలు జరుగుతుందని ఆయన ఆకాంక్షించారు.

హైదరాబాద్: సీనియర్ పాత్రికేయులు రాసిన విశ్లేషణలు మాకెంతో ఉపయోగపడతాయని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి

మిగతా 2లో

జర్నలిజం ముసుగులో కొందరు దేశద్రోహ కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఆరోపణ ప్రభుత్వ పనితీరుపై విమర్శలను స్వీకరిస్తామని, తప్పులు సరిదిద్దుకుంటామని వెల్లడి ప్రస్తుతం రాజకీయ నాయకుల విశ్వసనీయత ఎంత వేగంగా పడిపోతోందో, జర్నలిస్టుల విశ్వసనీయత కూడా అదే స్థాయిలో పడిపోతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కొన్ని రాజకీయ పార్టీలు సొంతంగా పత్రికలు, ప్రసార సాధనాలు ఏర్పాటు చేసుకోవడమే ఈ దుస్థితికి కారణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 'నవ తెలంగాణ' దినపత్రిక ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, నిజమైన జర్నలిస్టులు ఇకనైనా ఒక లక్ష్మణరేఖ గీసుకోవాలని, జర్నలిజం ముసుగులో అరాచకం సృష్టిస్తున్న వారిని వేరుచేయాల్సిన సమయం ఆసన్నమైందని స్పష్టం చేశారు.



## ఆపరేషన్ సిందూర్' తర్వాత పాక్ కొత్త వ్యూహం...

జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాద కార్యకలాపాలను పునరుద్ధరించేందుకు పాకిస్థాన్ మరోసారి భారీ కుట్రకు తెరలేపింది. భారత బలగాల దాడుల్లో దెబ్బతిన్న ఉగ్రవాద శిబిరాలను తిరిగి నిర్మిస్తోందని, ఇందుకోసం పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)ను వేదికగా చేసుకుందని భారత ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబీ) సంచలన నివేదిక వెల్లడించింది. పీవోకేలో దాదాపు 15 కొత్త ఉగ్ర శిబిరాలు, చొరబాట్లకు ఉపయోగించే ల్యాంచ్ ప్యాడ్‌లను నిర్మిస్తున్నట్టు స్పష్టం చేసింది.

గత ఏప్రిల్‌లో పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' పాకిస్థాన్‌లోని ఉగ్రవాద నెట్‌వర్క్‌ను తీవ్రంగా దెబ్బతీసింది. ఈ ఆపరేషన్‌లో భాగంగా బహవల్‌పూర్‌లోని జైషే మహ్మద్ ప్రధాన కార్యాలయం, మురిద్కేలోని లష్కరే తోయిబా శిక్షణా కేంద్రం వంటి కీలక స్థావరాలను భారత బలగాలు ధ్వంసం చేశాయి. ఈ నష్టం నుంచి తేరుకునేందుకు పాక్ ఆర్మీ, నిఘా సంస్థ ఐఎస్ఐ ఇప్పుడు కొత్త వ్యూహంతో ముందుకు సాగుతున్నాయని ఐబీ నివేదిక పేర్కొంది.ఈసారి ఉగ్ర శిబిరాలను పాత ప్రదేశాల్లో కాకుండా పాకిస్థాన్ సైనిక స్థావరాలకు సమీపంలో నిర్మిస్తున్నారు. భారత బలగాలు సులభంగా దాడి చేయలేని ప్రాంతాలను ఎంచుకుంటున్నారని నిఘా వర్గాలు తెలిపాయి. అంతేకాకుండా, భారత నిఘా ఏజెన్సీల రాడార్లకు చిక్కకుండా ఉండేందుకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడుతున్నారు. శిబిరాల్లో ఉగ్రవాదుల సంఖ్యను కూడా పరిమితం చేస్తున్నారు. ప్రతి క్యాంపు లేదా ల్యాంచ్ ప్యాడ్‌లో

మిగతా 2లో



2లో

## ఫాల్కన్ స్కామ్‌లో ఆస్తులు అటాచ్

- బిజెపి కోసం ఇసి ఓట్ల చోరీ
- రుజువు చేయడానికి ఆటంబాంబు లాంటి ఆధారాలు మాదగ్గర ఉన్నాయి

## అణుబాంబులాంటి ఆధారాలున్నాయి



న్యూఢిల్లీ : కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మరోసారి విరుచుకుపడ్డారు. బీజేపీ కోసం ఈసీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని ఆరోపించిన ఆయన , దాన్ని రుజువు చేసేందుకు తమ వద్ద అణుబాంబు లాంటి ఆధారాలు ఉన్నాయని చెప్పారు. ఈ ఆరోపణలను ఈసీ తీవ్రంగా ఖండించింది. రాహుల్ మాటలను పట్టించుకోవాల్సిన పనిలేదని తెలిపింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆ రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవర ణ (ఎస్ఐఆర్) ప్రక్రియ చేపట్టిన సంగతి తెలిసిందే. అనంతరం ముసాయిదా ఓటరు జాబితాను ఈసీ శుక్రవారం వి డుదల చేసింది. అయితే ఈ ప్రక్రియను ముందునుంచీ వ్య తిరేకిస్తున్న కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. " రాష్ట్ర స్థాయి నుంచి ఓట్ల చౌర్యం జరుగుతోందని మేం ఎప్పటి నుంచో అనుమానిస్తున్నాం. మధ్యప్రదేశ్, మహారాష్ట్రతోపాటు లోక్‌సభలో ఎన్నికల్లోనూ అక్రమాలు జరిగాయి.ఓటరు సవరణ చేపట్టి కోట్లాది మంది కొత్త ఓటర్లను అదనంగా చేరుస్తున్నారు. దీనిపై మరింత లోతుగా అధ్యయనం చేస్తే

మిగితా 2లో



2

## భారత్ సహా 70 దేశాలపై సుంకాల మోత అమలు



2

## సెప్టెంబర్ 9న ఉప రాష్ట్రపతి ఎన్నిక

# జర్నలిజం ముసుగులో అరాచకం..

తెలిపారు. వార్తా కథనాలను నిశితంగా గమనిస్తూ ఉంటానని అన్నారు. బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నవ తెలంగాణ దినపత్రిక పదో వార్షికోత్సవాల్లో సిఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ ప్రసంగించారు. పరిపాలనపై పట్టు సాధించాలంటే విశ్లేషణలు చదవాలని, అన్ని అంశాలు ఒకే చోట క్రోడీకరించి విశ్లేషణలు రాయడం ఎంతో ఉపయోగకరమని తెలియజేశారు. తప్పు చేసేవాళ్లను గద్దె దించడంలో కమ్యూనిస్టులు ఎప్పుడూ ముందుంటారని చెప్పారు. అబద్ధాల ప్రాతిపదికన రాజకీయాలు చేయకూడదని నిర్ణయించుకున్నానని, ఎవరైనా బాగా నమ్మితేనే.. మోసం చేస్తారని పేర్కొన్నారు. కమ్యూనిస్టులు ఉప్పులాంటి వారు..ఎన్ని మసాలాలు ఉన్నా.. ఉప్పు లేకపోతే వంటకు రుచి రాదని, సమస్యలు పరిష్కారం కోసం కమ్యూనిస్టులు పోరాడతారని ప్రశంసించారు.

# అణుబాంబులాంటి ఆధారాలున్నాయి

ఈసీ గురించి బయటపడింది. ఆర్నెలల పాటు మేం సొంతంగా దర్యాప్తు జరిపి ఆటమ్ బాంబు లాంటి ఆధారాలను గుర్తించాం. ఆ బాంబు పేలిన రోజు ఎన్నికల సంఘం దాక్కోవడానికి అవకాశమే ఉండదు ” అని కాంగ్రెస్ ఎంపీ ఆరోపించారు. బీజేపీ కోసమే ఈసీ ఈ ఓట్ల చోరీకి పాల్పడుతోందని రాహుల్ మండిపడ్డారు. “ఇది దేశ ద్రోహం కంటే తక్కువేం కాదు. దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న ఏ ఒక్కరినీ మేం వదిలిపెట్టేది లేదు. అధికారులు రిటైర్ అయినా, ఎక్కడ దాక్కొన్నా మేం కనిపెడతాం” అని విపక్ష నేత హెచ్చరించారు.

ఆ మాటలు పట్టించుకోవద్దు : ఈసీ

ఓట్ల చౌర్యంపై రాహుల్‌తోపాటు విపక్షాలు చేస్తోన్న ఆరోపణలు కేంద్ర ఎన్నికల సంఘం తీవ్రంగా ఖండించింది. అవన్నీ నిరాధార ఆరోపణలేనని తేల్చి చెప్పింది. ఇలా రోజూ వచ్చే బెదిరింపులను తాము పట్టించుకోబోమని తెలిపింది. రాహుల్ లాంటి వారు చేస్తోన్న బాధ్యతారాహిత్య వ్యాఖ్యలను పట్టించుకోనక్కర్లేదని తమ అధికారులకు చెప్పామని ఈసీ స్పష్టం చేసింది. పారదర్శకంగా పనిచేస్తూనే ఆరోపణలను విస్మరించాలని అధికారులకు సూచించింది.

# భారత్ సహా 70 దేశాలపై సుంకాల మోత అమలు

%భారత్‌పై అమెరికా పాతిక శాతం సుంకాలకు ఆమోద ముద్ర ఖరారు సంబంధిత కీలక వివరణాత్మక ప్రకటనను వైట్‌హౌస్ అధికార వర్గాలు విడుదల చేశాయి. ట్రంప్ ప్రకటించినట్లు ఆగస్టు 1 నుంచి (శుక్రవారం) భారత్‌పై సుంకాలు, పెనాల్టీలు అమలులోకి వచ్చాయి. వైట్‌హౌస్ నుంచి కార్యనిర్వాహక ఉత్తర్వులను వెలువరించారు. ప్రపంచవ్యాప్తంగా పలుదేశాల నుంచి అమెరికాకు ఎగుమతి అయ్యే సరుకులపై ఏ స్థాయిలో సుంకాలు ఉంటాయనేది వివరించారు. ఈ క్రమంలోనే భారతదేశంపై పాతిక శాతం టారిఫ్‌ల విధింపు ప్రస్తావన ఉంది. దాదాపుగా 70 దేశాలపై ట్రంప్ భారీ సుంకాలు తుది గడువు తరువాత అమలులోకి వచ్చాయి. పరస్పర సవరిత టారిఫ్ రేట్ల పేరిట కార్యనిర్వాహక ఆదేశాలు వెలువరించారు. భారత్‌పై పాతిక శాతం సుంకాల మోతలో ట్రంప్ ప్రకటిత పెనాల్టీ విషయం ఇప్పటి ఉత్తర్వులలో పొందుపర్చలేదు.

ఆగస్టు 1 కొత్త సుంకాలవిధింపు తేదీ. ఇక ఈ మేరకు వసూళ్లు ఈ నెల 7వ తేదీ నుంచి చేపడుతారు. అయితే అమెరికాకు ఇంతకు ముందుగానే రవాణాకు అనుమతి తీసుకుని రవాణా దశలో ఉన్న భారతీయ సరుకులపై అక్టోబర్ 5 వరకూ తాజా సుంకాల భారం పడదని వెల్లడించారు. పలు సరుకులు సముద్ర మార్గాల ద్వారా రవాణా దశలో ఉన్నాయి. వీటికి అమెరికాలో ఏ స్థాయి సుంకాలతో అనుమతించాల్సి ఉంటుంది? అంతకు ముందటి ఆర్డర్ల పరిస్థితి ఏమిటి? అనే విషయాలు ఇప్పుడు యుఎస్ కస్టమ్స్ అధికారులకు చిక్కులు తెచ్చిపెట్టేలా ఉన్నాయని ఆసియా సొసైటీ పాలసీ ఇనిస్టూట్ (ఎఎస్‌పిఐ) సీనియర్ వైస్ ప్రెసిడెంట్ , అమెరికా మాజీ వాణిజ్య సహాయక ప్రతినిధి వెండీ కట్లర్ తెలిపారు. భారత్‌పై తమ నిరసనను ట్రంప్ ఎప్పుడూ ఎక్కువగా తన ట్రూత్ సోషల్ మీడియా స్పందనల ద్వారా వెలువరిస్తున్నారు.

అధికారిక ముద్ర వీటికి ఏ మేరకు ఉంటుందనేది కీలకంఅని కట్లర్ తెలిపారు. దాదాపుగా ఈ నెల చివరి వరకూ వచ్చే భారతీయ సరుకులకు పాత సుంకాలే ఉంటాయని, ఈ మేరకు వెసులుబాట్లు కల్పించే వీలుందని భారతీయ ఎగుమతుల సంస్థల సమాఖ్య (ఫిఫో) డైరెక్టర్ జనరల్ అజయ్ సహాయ్ చెప్పారు. మొత్తం మీద ఈ నెల 7 వరకూ పలు సరుకులపై అదనపు భారం పడకపోవచ్చు అన్నారు. ఇక తాజా సుంకాల తరుణంలో సరుకులను పొందే పలు అమెరికా కంపెనీలు కూడా చిక్కులు ఎదుర్కొంటాయి. వాటికి సరఫరాలపై క్రమేపీ అనిశ్చితత నెలకొనే అవకాశం కూడా ఉంది.

# ఫార్మా భూముల్లో ఫాసిస్ట్ పడగ

అన్నదాతలు మర్లవడుతున్నా, ఏకంగా ఎంఎల్‌ఎల ఇళ్లు ముట్టడిస్తున్నా ముఖ్యమంత్రి రేవంత్‌కి బుద్ధి రావడం లేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. చట్టప్రకారం భూములను తిరిగి పొందే హక్కు ఉన్న రైతులతో ప్రభుత్వం ఎందుకు చర్చించడం లేదని ప్రశ్నించారు. ఓవైపు ఫార్మా సిటీ రద్దు చేస్తున్నట్టు ప్రకటించి, మరోవైపు కొనసాగిస్తామని హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిన రేవంత్ ప్రభుత్వం, అటు ప్రజలను, ఇటు న్యాయస్థానాలను మోసం చేసిందని అన్నారు. ఫార్మా సిటీ రద్దయితే తమ భూములు తిరిగి వస్తాయని ఆశపడ్డ రైతుల నోట్లో మట్టికొడుతున్న రేవంత్ రెడ్డికి కర్రుగాల్చి వాతపెట్టేందుకు అన్నదాతలు సిద్ధంగా ఉన్నారని కెటిఆర్ హెచ్చరించారు.

లగచర్ల గిరిజన రైతుల భూములు, కంచె గచ్చిబౌలి అటవీ భూములు, అనుముల బ్రదర్స్ కోసం ఇప్పుడు ఫార్మాసిటీ అన్నదాతల భూములను చెరబట్టే పన్నాగాల దాకా..రేవంత్ పాపాల పుట్ట రోజురోజుకూ పెరిగిపోతూనే ఉందని కెటిఆర్ అన్నారు. అబద్ధపు హామీలు ఇవ్వడం, యథేచ్ఛగా చట్టాలను ఉల్లంఘించడం, ప్రశ్నించిన వారిని వేధించడం, సిగ్గులేకుండా భూ కబ్జాలు చేయడమే మూల స్తంభాలుగా రేవంత్ ప్రభుత్వ పాలన నడుస్తుందని మండిపడ్డారు. అంతరించి పోయాయని అనుకున్న రాబందులు కాంగ్రెస్ నేతల రూపంలో తెలంగాణ ప్రజలను పీక్కు తింటున్నాయని చెప్పారు. దోస్తులకు దోచిపెట్టేందుకు చీకటి ఒప్పందాలతో తెరపైకి తెచ్చిన ఫ్యూచర్ సిటీకి అక్రమంగా భూములు కేటాయిస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. భూములు తిరిగి ఇచ్చేవరకు రైతుల పక్షాన బిఆర్‌ఎస్ ఉద్యమిస్తుందని కెటిఆర్ స్పష్టం చేశారు.

# 100 రోజుల్లో 12 మంది ఉగ్రవాదులు హతం

%పహల్గాం ఉగ్రదాడి తర్వాత భద్రతా బలగాలు ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాలను ముమ్మరంగా నిర్వహిస్తున్నాయి. వరుస ఆపరేషన్లలో ఉగ్రవాదులను మట్టుపెడుతున్నాయి. ఆ దాడి జరిగి100 రోజులు కాగా, ఇప్పటివరకు 12 మంది ఉగ్రవాదులను భద్రతా బలగాలు హతమార్చాయి. వారిలో ఆరుగురు పాకిస్థానీ ఉగ్రవాదులు ఉన్నారని, సంబంధిత వర్గాలు వెల్లడించాయి. మిగిలిన ఆరుగురికి కూడా జమ్ముకశ్మీర్‌లో జరిగిన ఉగ్రవాద దాడులతో సంబంధం ఉందని పేర్కొన్నాయి. ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడి జరిగింది. దానికి ప్రతీకారంగా మే7న ఆపరేషన్ సింధూర్ ప్రారంభించి భారత్ బదులిచ్చింది. తరువాత ఉగ్రవాదులను జల్లెడ పట్టేందుకు పలు ఆపరేషన్లు నిర్వహించింది. వాటిలో మహాదేవ్ ఎంతో కీలకమైంది. ఆ ఆపరేషన్‌లో పహల్గా ఘటన బాధ్యులు హతమయ్యారని కేంద్రం ప్రకటించింది. మరోవైపు శివశక్తి ఆపరేషన్‌లో మరో ఇద్దరు హతమయ్యారు. మే 15న షోపియాన్ లోకి కెల్లర్ అడవుల్లో మరో ముగ్గురు , నాదెర్ ప్రాంతంలో ఇంకో ముగ్గురు ఉగ్రవాదులను మట్టుపెట్టారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా పహల్గాం కుట్రదారులను, ఆపరేషన్ మహాదేవ్ ద్వారా నాటి ఊచకోతలో పాల్గొన్న ముష్కరులను హతమార్చామని



ఇటీవల పార్లమెంట్‌లో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా వెల్లడించిన సంగతి తెలిసిందే. ఆపరేషన్ సిందూర్‌లో భారత దళాలు, సరిహద్దు నుంచి 100 కిమీ దూరంలో ఉన్న పాక్ లక్ష్యాలపై దాడి చేశాయని చెప్పారు. మనబలగాలు విసిరిన పంజా దెబ్బకు 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారు. పహల్గాం సంఘటనకు ముందు పీఓకే లోని 42 లాంచ్ ప్యాడ్లలో 110 నుంచి 130 మంది వరకు ఉగ్రవాదులు ఉన్నారని నిఘా వర్గాలు వెల్లడించాయి. కశ్మీర్‌లో 70 నుంచి 75 మంది చురుగ్గా ఉన్నారని , జమ్ము, రాజౌరీ, పూంచ్‌ల్లో 60 నుంచి 65 మంది ఉగ్రవాదుల కదలికలను గుర్తించినట్టు పేర్కొన్నాయి.

# ముఖ గుర్తింపుతో టీచర్ల హాజరు



హైదరాబాద్ :రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులకు ముఖ గుర్తింపు (ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం (ఎఫ్‌ఆర్‌ఎస్)) హాజరు విధానం శుక్రవారం నుంచి అమలులోకి వచ్చింది. పా ఠశాల విద్యాశాఖ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వర్తిం చే ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బందికి తొలి రోజు ఎఫ్‌ఆర్‌ఎస్ వి ధానంలో హాజరు నమోదు చేసుకున్నారు. విద్యాశాఖ పరిధిలో ప్ర భుత్వ పాఠశాలలు మొత్తం 24,973 ఉండగా అందులో బోధన, బో ధనేతర సిబ్బంది కలిపి మొత్తం 1,28,760 మంది ఉన్నారు. కాగా శుక్రవారం ముఖ గుర్తింపు హాజరు యాప్(ఎఫ్‌ఆర్‌ఎస్) ద్వారా 96,327 (75 శాతం) మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిలో 89,922 (93.3 శాతం) మంది తమ హాజరును ముఖ గుర్తింపు హాజరు యాప్ ద్వారా నమోదు చేసుకున్నారు. కొన్ని జిల్లాలను పైలట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేసి అమలు చేశారు. ఆయా చోట్ల సత్ఫలితాలు ఇవ్వడంతో అన్ని జిల్లాల్లో చేపట్టాలని నిర్ణయించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పటికే విద్యార్థులకు ముఖ గుర్తింపు హాజరు తీసుకుంటున్నారు. అందుకు డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ (డిఎస్‌ఇ ఎఫ్‌ఆర్‌ఎస్) యాప్‌ను వినియోగిస్తున్నారు. ఇదే యాప్ ద్వారా హెచ్‌ఎంలు, టీచర్లు, నాన్ టీచింగ్ ఉద్యోగుల ముఖ గుర్తింపు హాజరు అమలు చేస్తున్నారు. హెచ్‌ఎంలు తమ సెల్‌ఫోన్‌లోని డిఎస్‌ఇ యాప్‌లో టీచర్ మాడ్యూల్ టీచర్లకు, నాన్‌టీచింగ్ మాడ్యూల్‌లో నాన్‌టీచింగ్ సిబ్బందికి రిజిస్ట్రేషన్ చేయాలి. ఫొటో తీసి వారి వివరాలు, పాఠశాల సమయం తదితర వివరాలు అప్‌లోడ్ చేయాలి. రిజిస్ట్రేషన్ పూర్తయ్యాక టీచర్లు, నాన్‌టీచింగ్ సిబ్బంది తమతమ సెల్‌ఫోన్లలో సంబంధిత యాప్‌లో ఎఫ్‌ఆర్‌ఎస్ అటెండెన్స్ తీసుకోవచ్చు.

## ఆపరేషన్ సిందూర్’

## తర్వాత పాక్ కొత్త వ్యూహం...

20 నుంచి 25 మందికి మించి ఉగ్రవాదులు ఉండకుండా జాగ్రత్త పడుతున్నారు. ఈ కుట్రలో భాగంగా లష్కరే తోయిబా, జైషే మహ్మద్, హిజ్బుల్ ముజాహిదీన్ వంటి ఉగ్ర సంస్థలన్నీ కలిసికట్టుగా పనిచేస్తున్నాయని, పాక్ అధికారులు వీటికి పూర్తి సహకారం అందిస్తున్నారని తెలిసింది. పాకిస్థాన్‌లో కొత్తగా ఉగ్రవాదుల రిక్రూట్‌మెంట్‌ను భారీగా చేపట్టినప్పటికీ, జమ్మూకశ్మీర్‌లో స్థానికులను నియమించుకోవడం మాత్రం వారికి కష్టంగా మారింది. భారత ఏజెన్సీలు అప్రమత్తంగా ఉండటంతో స్థానిక నియామకాలు పూర్తిగా నిలిచిపోయాయి.

‘ఆపరేషన్ సిందూర్’ ఇంకా కొనసాగుతోందని, పాకిస్థాన్ ఎలాంటి దుస్సాహసానికి పాల్పడినా తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ప్రధాని నరేంద్ర మోదీ గతంలోనే హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పీవోకేలో పెరుగుతున్న ఉగ్ర కదలికలపై భారత భద్రతా దళాలు పూర్తి అప్రమత్తతతో ఉన్నాయి.

## ఫాల్కన్ స్కామ్‌లో ఆస్తులు అటాచ్

హైదరాబాద్ : ఫాల్కన్ స్కామ్ కేసులో ఇడి దూకుడు పెం చింది. ఈ కేసులో క్యాపిటల్ ప్రొటక్షన్ ఫోర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌పై ఇడి దర్యాప్తులో భాగంగా రూ.18.14 కోట్ల విలువైన 12 స్థిరాస్తులను అటాచ్ చేస్తున్నట్లుగా ఇడి పేర్కొంది. అమర్‌దీప్ కుమార్ నేతృత్వంలోని మెస్స ర్స్ క్యాపిటల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ రూ.792 కోట్లు మోసం చేసినట్లుగా ఇడి విచారణలో గుర్తించింది. ఫాల్కన్ ఇన్వాయిస్ డిస్కొంటింగ్ పేరిట క్యాపిటల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌ప్రజలను మోసం చేసినట్లుగా ఇడి అభియోగాలను మోపింది. మోసపూరితంగా పొందిన నిధులతో నిందితులు అనేక కంపెనీల ఈక్విటీ షేర్లలో పెట్టుబడిగా ఉపయోగించారని, కంపెనీలకు రుణాలు, ప్రైవేట్ జెట్ విమానం కొనుగోలు, క్యాసినోలలో పెట్టుబడులు పెట్టారని అమర్‌దీప్ కుమార్, అతడి కుటుంబసభ్యుల పేరిట స్థిరాస్తులు కొనుగోలు చేశారని ఇడి దర్యా ప్తులో తేలింది. ఇడి అటాచ్ చేసిన స్థిరాస్తులు అమర్‌దీప్ కుమార్, అతడి కుటుంబసభ్యులు, మెస్సర్స్ రెట్ హెల్త్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్, మెస్సర్స్ రెట్ హెర్బల్ ప్రైవేట్ లిమిటెడ్ పేరిట ఉన్నాయి. మార్చి 7వ తేదీన సోదాలు నిర్వహించిన సందర్భంగా అమర్‌దీప్ కుమార్ కొనుగోలు చేసిన ప్రైవే ట్ జెట్ ‘హాకర్ 800ఎ’ను ఇడి స్వాధీనం చేసుకుంది. ఫాల్కన్ కంపెనీ దేశవ్యాప్తంగా 7056 మంది నుంచి దాదాపు 4,215 కోట్లను సేకరించింది. అయితే వీటిలో 792 కోట్లు 4065 మందికి తిరిగి చెల్లించక పోవడంతో మోసం జరిగినట్లు తేలింది. ఫాల్కన్ ఇన్వాయిస్ డిస్కొంటింగ్ యాప్ అభివృద్ధి చేశారు. నకిలీ డీల్స్, నకిలీ రసీదులు, నకిలీ ఒప్పందాలు! మొత్తం నకిలీ స్కెచ్‌తోనే డబ్బులు వసూలు చేశారు. తొలుత హైదరాబాద్‌లో కేసులు నమోదయ్యాయి. ఆ తర్వాత వాటిని ఆర్థిక నేరాల విభాగానికి అప్పగించారు. తర్వాత కేసును సిఐడికి అప్పగించారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఫాల్కన్ కంపెనీపై 8 కేసులు నమోదై ఉన్నాయి. అసాధ్యమైన లాభాలు వాగ్దానం చేసే ఆన్‌లైన్ స్కీమ్‌లను నమ్మవద్దని పోలీసులు చెబుతున్నారు. సాంకేతికతను వాడుకుంటూ మోసాలు చేసే వాటిని ముందుగానే గుర్తించాలంటున్నారు. డబ్బు పెట్టుబడి పెట్టే ముందు ధృవీకరణ చేయడం తప్పనిసరి అంటున్నారు హెచ్చరిస్తున్నారు.

## సెక్రెటేరియేట్ సందర్శకులకు ఈ -పాస్



రాష్ట్ర సచివాలయంలోకి సందర్శకుల ఎంట్రికి ఈ -పాస్ విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ విధానం విజిటర్ ఈ పాస్ మేనేజ్ మెంట్ సిస్టమ్ ఈ రోజు నుంచి అమలులోకి వచ్చింది. ఇకపై సచివాలయంలోకి నిత్యం ఎంత మంది సందర్శకులు ప్రవేశిస్తున్నారు, ఏఏ ప్రభుత్వ శాఖల వద్దకు ఎంత మంది సందర్శకులు వెళ్తున్నారనే వివరాలు స్పష్టం అయ్యే అవకాశం ఉంది. కొత్త సచివాలయం నిర్మాణం పూర్తి అయ్యాక గత ప్రభుత్వం సచివాలయంలోకి సందర్శకులను, మీడియా ప్రతినిధులను అనుమతించలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎల్బీ స్టేడియంలో ప్రమాణ స్వీకారం రోజు నుంచి సచివాలయంలో మీడియాను, సందర్శకులను అనుమతిస్తున్నారు. అయితే ఇటీవల కాలంలోసచివాలయంలోకి సందర్శకుల తాకిడితో పాటు వాహనాల రాకపోకల సంఖ్య గణనీయంగా పెరిగిపోయింది. వాహనాలను భద్రతా తనిఖీలు నిర్వహించడం కూడా గగనంగా మారింది. అందరూ విఐపిలకు సంబంధించిన వారు కావడం వల్ల వారి వాహనాలను నిలిపితేనే కసురుకునే పరిస్థితులను భద్రతాసిబ్బంది ఎదుర్కొంటున్నారు. సచివాలయంలో మంత్రులఅ వద్దకు వచ్చే పెద్దలు కొందరు వాహన భద్రత ప్రమాణాలు పాటించకపోవడం గమనార్హం. ఎవ్వరిని నొప్పించకుండా భద్రతా సిబ్బంది తమ విధులను నిర్వహిస్తున్నప్పటికీ అప్పుడప్పుడు మంత్రుల పేషీల నుంచి వారికి మందలింపులు ఎదుర్కొనక తప్పడంలేదు. సచివాలయంలో పార్కింగ్ స్థలానికి మించి వాహనాల సంఖ్య ఎక్కువగా ఉండడం వల్ల సచివాలయం భద్రతాసిబ్బందికి కూడా ఇబ్బందికరంగా మారింది.

## సెప్టెంబర్ 9న ఉప రాష్ట్రపతి ఎన్నిక

%భారత 17వ ఉపరాష్ట్రపతి ఎన్నిక సెప్టెంబర్ 9న జరుగుతుంది. కేంద్ర ఎన్నికల సంఘం ఉపరాష్ట్రపతి ఎన్నికల షెడ్యూల్ ను శుక్రవారం నాడు ప్రకటించింది. జగదీప్ ధన్కడ్ తన పదవికి రాజీనామా చేసిన నేపథ్యంలో ఈ ఎన్నికల ప్రకటన విడుదలైంది. ఉప రాష్ట్రపతి ఎన్నికల నోటిఫికేషన్ ఆగస్టు 7న జారీ అవుతుంది. ఆగస్టు 21న నామినేషన్ దాఖలుకు చివరి తేదీ. ఆగస్టు 22న నీమినేషన్లను పరిశీలిస్తారు. ఆగస్టు 25వ తేదీ వరకూ నామినేషన్లను ఉపసంహరించుకోవచ్చు. సెప్టెంబర్ 9న ఎన్నిక జరుగుతుంది. అదేరోజు ఓట్ల లెక్కింపు పూర్తి చేసిన ఫలితాన్ని ప్రకటిస్తారు. 1952 రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి ఎన్నికల చట్టం, రాజ్యాంగం ప్రకారం ఎన్నికల కమిషన్ ఉపరాష్ట్రపతి పదవి ఏ కారణంగా

నైనా ఖాళీ అయిన పక్షంలో వీలైనంత త్వరగా భర్తీ చేయాల్సి ఉంది. ఈ ఎన్నికల కోసం ఎలక్టోరల్ కాలేజీలో 788 మంది పార్లమెంటు సభ్యులు ఉన్నారు. వీరిలో 233 మంది ఎన్నికైన వారు, 12 మంది నామినేటెడ్ రాజ్యసభ సభ్యులు, 543 మంది ఎన్నికైన లోక్ సభ సభ్యులు ఉన్నారు. రాజ్యసభలో ఐదు ఖాళీలు, లోక్ సభలో ఒక ఖాళీ కారణంగా ఎలక్టోరల్ కాలేజీ సభ్యుల సంఖ్య 782కు చేరుకుంది. ఒక సభ్యుడికి ఒక ఓటు ఉంటుంది. ప్రతి ఓటుకూ సమాన విలువ ఉంటుంది. ఎన్నికలు దామాషా ప్రాతినిధ్య వ్యవస్థ ద్వారా నిర్వహించబడతాయి.

## లోకేష్ సాగు నీటి జలాలపై అవగాహన

## లేకుండా మాట్లాడుతున్నారు: హరీష్ రావు

హైదరాబాద్: బనకచర్ల ప్రాజెక్టును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అడ్డుకోవట్లేదని బిఆర్‌ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు (%ఋతీఅంష్ట్ర ఋశీ%) తెలిపారు. బనకచర్లపై ఎపి ప్రభుత్వం బలవంతంగా ముందుకెళ్తుందని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్ లో హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ..బనకచర్లపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెదవులు మూసుకున్నాయని విమర్శించారు. బనకచర్ల ప్రాజెక్టు కట్టి తీరుతామని ఎపి మంత్రి నారా లోకేష్ అంటున్నారని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి, కేంద్రం చేతిలో ఉందన్న ధైర్యంతో ఎపి ప్రభుత్వం ఉందని ఎద్దేవ చేశారు. బనకచర్ల ప్రాజెక్టు సిఎం, మంత్రులు ఎందుకు నోరు విప్పట్లేదు? అని హరీష్ రావు ప్రశ్నించారు. ఎపితో రేవంత్ సర్కార్ లోపాకారి ఒప్పందం చేసుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సాగు నీటి జలాలపై అవగాహన లేకుండా లోకేష్ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రేవంత్ ను చూసుకునే లోకేష్ ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని అన్నారు. కాళేశ్వరం అడ్డుకునేందుకు ఎపి సిఎం చంద్రబాబు కేంద్రానికి ఏడుసార్లు లేఖలు (%ావజవల శ్రీవ్‌వతీం జవత్‌వతీ%) రాశారని తెలియజేశారు. ఎవరడ్డు వచ్చినా బనకచర్ల- గోదావరి ప్రాజెక్టును అడ్డుకొని తీరుతాం అని బనకచర్ల- గోదావరి ప్రాజెక్టును ఎలా అడ్డుకోవాలో తమకు తెలుసు అని అన్నారు. తాము ప్రాంతీయ విద్వేశాలు రెచ్చగొడుతున్నామని అంటున్నారని ధ్వజమెత్తారు. గతంలో బాబ్లీ, ఆల్మటికి వ్యతిరేఖంగా గతంలో చంద్రబాబు కొట్లాడారని, గతంలో చంద్రబాబు కొట్లాడింది విద్వేషాలు రెచ్చగొట్టడానికేనా? అని హరీష్ రావు ప్రశ్నించారు.

దిన పత్రిక
తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!
శనివారం 02 ఆగష్టు 2025

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**తొలి సమయం వనపర్తి ఆగస్టు 1**పెద్దమందడి మండలం దొడగుంటపల్లి గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం గ అధ్యక్షుడు తెలుగు జంగం నాగన్న సతిమణి రాములమ్మ శుక్రవారం తెల్లవారు జామున గుండెనొప్పితో మృతి చెందింది.విషయం తెలుసుకున్న వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి వారి కుటుంబ సభ్యులకు తక్షణ సహాయంగా మేఘన్న ఆత్మీయ భరోసా ద్వారా రూ 5000 తన పిఎం గోపాల్ ద్వారా మృతురాలి భర్త నాగన్న కు అందజేశారుకార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు సుదర్శన్, ముదిరాజ్ సంఘం నాయకులు కృష్ణయ్య, తిరుపతి, నిరంజన్, టైలర్ కుర్మయ్య, మాజీ ఎంపిటిసి బాలప్ప, సైదులు, డి కృష్ణయ్య, వెంకయ్య, రాములు, పెద్దమందడి నాగభూషణం, బుద్ధారం శేఖర్, నిలేందర్ తదితరులు పాల్గొన్నారు

## గౌని వారి వివాహ వేడుకలో పాల్గొన్నడాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి



**తొలి సమయం పెబ్బేరు ఆగస్టు1**పెబ్బేరు మండలపార్టీ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గౌని బుచ్చా రెడ్డి గారి కుమారుడు గౌని ఓంప్రకాష్ రెడ్డి సోని వారి రిసెప్షన్ జెవిఆర్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి హాజరైన డాక్టర్ జిల్లేల ఆదిత్య రెడ్డి గారు వనపర్తి నియోజకవర్గ యువ నాయకులు నేషనల్ కోఆర్డినేటర్ గారు నూతన వధూవరులకు వివాహ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంపురం సహదేవుడు, తోమాలపల్లి కృపాకర్ రెడ్డి ఎండి బాబా జనపెట నాగరాజు ఈశ్వర్ రెడ్డి పాతపల్లి చంద్రశేఖర్ అయ్యవారిపల్లి ఆనంద్ సాగర్ కురుమూర్తి శశిధర్ రెడ్డి, తిప్పాయిపల్లి నవీన్ గౌడ్ భరత్ విజయ్ గౌడ్ శ్రీనివాస్ రెడ్డి రాజు నాయక్ పి అనిల్, ఆరీప్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ పగిడాల శ్రీనివాస్

### యాపర్ల జిహెచ్ఎం ప్రధానోపాధ్యాయులుగా కొనసాగుతూ నేడు ఉద్యోగ విరమణ సన్మాన గ్రహీత.....

### పలుస శంకర్ గౌడ్



**తొలి సమయం వనపర్తి ఆగస్టు 1**జిహెచ్ఎం ప్రధానోపాధ్యాయులు ని సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలియజేసిన. తూడి మేఘ రెడ్డి వనపర్తి శాసనసభ్యులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్‌లికాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లాపూర్‌వారితో పాటు ఉపాధ్యాయ సంఘాల సభ్యులు వివిధ ప్రజా సంఘాల నాయకులు పూర్వపు వివిధ స్థాయిలలో ఉద్యోగ విరమణ పొందిన సభ్యులు ఉపాధ్యాయులు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాజా మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు.



**తొలి సమయం ఇనుగుర్తి :ఆగస్ట్ :01**నెల్లికుదురు అమూల్య గార్డెన్స్ లో జరిగిన జడల సదానందం – జ్యోతి కుమార్తె వివాహ మహోత్సవంలో భాగంగా ఇనుగుర్తి బీ ఆర్ ఎస్ పార్టీ. నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి బీఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు బేతమళ్ళ చంద్రయ్య ప్రధాన కార్యదర్శి గండు నాగన్న మాజీసర్పంచ్ జాటోత్ అరుణ హరిచంద్రు, మాజీ ఉపసర్పంచ్ గుండ్ర పెళ్ళి దేవేందర్,పెంతల యాకన్న వారిదగ్గరి ఆత్మీయులుకందునూరి ఆగన్న,సొల్లేటి ఉపేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాల వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజలకు విస్తృతంగా ప్రచారం చేయండి



**తొలి సమయం వనపర్తి ఆగస్టు1** తల్లిపాల వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ఆగస్టు 1 నుంచి 7 వరకు నిర్వహిస్తున్న ప్రపంచ తల్లిపాల ఉత్సవాలు కార్యక్రమం సందర్భంగా శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పెబ్బేరు ప్రాథమిక ఆసుపత్రిలోని వెల్నెస్ సెంటర్ లో ఏర్పాటు చేసిన ప్రపంచ తల్లిపాల ఉత్సవాలు కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.

బిడ్డ పుట్టిన తర్వాత 6 నెలల వరకు తల్లిపాలు ఖచ్చితంగా తాపాలని, తల్లిపాలు తాగిన బిడ్డ జీవితాంతం బలంగా ఆరోగ్యంగా ఉంటాడని కలెక్టర్ మహిళలకు విచారించారు. తల్లిపాలు తగిన వ్యక్తికి రోగనిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని, ఎన్నో వ్యాధుల బారిన పడకుండా రక్షణ పొందుతాడని చెప్పారు. అందువల్ల పిల్లలకు డబ్బా పాలు కాకుండా తల్లి పాలను తాపాలని సూచించారు. తల్లిపాల గొప్పతనాన్ని, తల్లిపాలు చేసే మేలును ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. శ్రీనివాసులు మాట్లాడుతూ బిడ్డ పుట్టాక గంట వ్యవధిలో ఖచ్చితంగా తల్లిపాలు తాపాలని, గంట లోపు వచ్చే పాలను ముర్రు పాలు అంటారని ముర్రు పాలు అమృతంతో సమానమని చెప్పారు. పాప పడుకున్నప్పుడు పాలు ఎట్టి పరిస్థితుల్లోనూ తాపవద్దని, బిడ్డకు పాలు ఏ విధంగా పట్టాలి అనేది డాక్టర్ డెమో చూపించారు. తల్లిపాల వల్ల కలిగే ప్రయోజనాలను మహిళలకు వివరించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా శ్రీనివాసులు, ప్రోగ్రాం ఆఫీసర్లు డా సాయినాథ్ రెడ్డి, డా. పరిమళ, మెడికల్ ఆఫీసర్, ఇతర సిబ్బంది, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డుల పంపిణీ



### సన్నబియ్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది

### ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**తొలి సమయం వనపర్తి ఆగస్టు 1**తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అధికారంలో ఉన్న పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం అందించలేదని,అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని,సన్నబియ్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు.శుక్రవారం పెబ్బేరు పట్టణంలోని సహారా ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి హాజరై లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ...దేశంలో సన్న బియ్యం పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.జిల్లాలో అర్హులైన పేదవారికి ఆహార భద్రత కల్పించి,ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలను అందజేసేందుకు కృత నిశ్చయంతో ఉన్నట్లు పేర్కొన్నారు.రాష్ట్రంలో చాలా కాలం తర్వాత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రేషన్ కార్డులు పంపిణీ చేస్తోందని తెలిపారు.సన్నవడ్లు పండించే రైతులం దరికీ బోనస్ ఇవ్వడంతో పాటు రెండు లక్షల రుణమాఫీ కూడా చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు.గత ప్రభుత్వంలో ప్రజలు రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకొని ఆఫీసుల చుట్టూ తిరిగి అలిసిపోయారే తప్ప ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదన్నారు.కారు, ట్రాక్టర్ ఉందని రేషన్ కార్డు కోత పెట్టవద్దని, వారి ఆర్థిక పరిస్థితిని పరిగణలోకి తీసుకొని రేషన్ కార్డులు ఇవ్వాలని అధికారులకు సూచించారు.బీఆర్ఎస్ ప్రభుత్వం ఎక్కడ ఎన్నికలు ఉంటే అక్కడ సంక్షేమ పథకాలు అమలు చేసిందని విమర్శించారు.ఎన్నికలతో సంబంధం లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. దేశంలో సన్నబియ్యం ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని సీఎం రేవంత్ రెడ్డిని కొనియాడారు.కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ...ప్రతి లబ్ధిదారుడు రేషన్ కార్డును భద్రపరచుకోవాలని,ప్రతి సంక్షేమ పథకానికి ఇది ఉపయోగంగా ఉంటుందని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ఖచ్చితంగా రేషన్ కార్డులు అందిస్తామని అన్నారు. ప్రజలు ఎప్పుడైనా నూతన రేషన్ కార్డుల కొరకు గానీ,కుటుంబ సభ్యుల పేర్లు చేర్చుటకు గాను దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. రేషన్ కార్డులు పొందిన వారు క్రమం తప్పకుండా తమ కోటా బియ్యాన్ని పొందాలన్నారు. ప్రభుత్వం నాణ్యమైన బియ్యాన్ని అందిస్తుందని, ప్రజలు వాటిని వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు,అధికారులు,ప్రజాప్రతినిధులు,రేషన్ కార్డుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టు దామెర రాజేందర్ పై పెట్టిన అక్రమ కేసు ఎత్తివేయాలి

### -ప్రభుత్వానికి టీడబ్ల్యూజేఎఫ్ డిమాండ్

### -కలెక్టర్ ను కలిసిన జర్నలిస్టు




**తొలి సమయం వనపర్తి ఆగస్టు 1**హన్మకొండ జిల్లాలో ఇటీవల సీనియర్ జర్నలిస్టు దామెర రాజేందర్ పై ఐనవోలు పోలీసులు పెట్టిన తప్పుడు కేసును వెంటనే ఎత్తివేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం,వల్లాల జగన్,బండి విజయ్ కుమార్, కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు కుడుతాడి బాపురావు, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు టీవీ రాజు, వరంగల్ జిల్లా అధ్యక్షుడు జక్కుల విజయ్ కుమార్ తదితరులు గురువారం హన్మకొండ జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. జర్నలిస్టు దామెర రాజేందర్ పై ఐనవోలు పోలీసులు బనాయించిన తప్పుడు కేసు వివరాలను వారు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ,రాజేందర్ గతంలో దాదాపు పదేండ్లు వివిధ పత్రికల్లో రిపోర్టర్ గా పనిచేశారని, ప్రస్తుతం సొంత పత్రికను నడుపుతున్నారని,ఐనవోలు తహశీల్దార్ కార్యాలయంలో జరుగుతున్న అక్రమాలపై రాజేందర్ పత్రికలో వరుస కథనాలు ప్రచురించారని తెలిపారు. దీనిని మనసులో పెట్టుకున్న ఐనవోలు తహశీల్దార్ రాజేందర్ పై కుట్రపన్ని పథకం ప్రకారం ఓ యూట్యూబర్ సహాయంతో పోలీసులతో కుమ్ముక్కై కావాలని తప్పుడు కేసు నమోదు చేయించి జైలుకు పంపించారని ఆరోపించారు. నీతి, నిజాయితీతో వార్తలు రాస్తున్న జర్నలిస్టులపై ఇలాంటి తప్పుడు కేసులు పెట్టడం సరైంది కాదని అన్నారు. కావాలని ఒకరిద్దరు రాజేందర్ పై సోషల్ మీడియా వేదికగా అసత్యాలు ప్రచారం చేస్తున్నారని, తప్పుడు ప్రచారాలు చేస్తున్న యూట్యూబర్ ను వదిలేసి ఏ తప్పు చేయని జర్నలిస్టు రాజేందర్ పై పోలీసులు అక్రమంగా కేసు బనాయించి వేధిస్తున్నారని అన్నారు.ఈ కుట్రపూరిత అక్రమ కేసు వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. జర్నలిస్టు రాజేందర్ పై పోలీసులు పెట్టిన కేసును ఉపసంహరింపజేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఐనవోలు తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన భూములు, ప్లాట్ల అక్రమ రిజిస్ట్రేషన్ లపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. జర్నలిస్టులపై పోలీసులు పెట్టిన అక్రమ కేసులకు బాధ్యులైన ఐనవోలు తహశీల్దార్, ఎస్ ఐలను సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం, ఉన్నతాధికారులు వెంటనే స్పందించి జర్నలిస్టు దామెర రాజేందర్ పై అక్రమ కేసు తొలగించక పోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేయాల్సి వస్తుందని మామిడి సోమయ్య హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొలమాని గోపాల్, పాలడుగుల సురేందర్, సభ్యులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలే అమృతం -సూపర్వైజర్ పీవీ రమణ




**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ ఆగస్టు 01** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్:తల్లి పాల వారోత్సవాలను వేపల్లగడ్డ గ్రామంలో శుక్రవారం ఐసీడీస్ కొత్తగూడెం అర్బన్ ప్రాజెక్టు సూపర్వైజర్ పీవీ రమణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా ఆగస్టు 1నుండి7 వరకు జరుపుకుంటారని అన్నారు తల్లి పాల వారోత్సవాల ర్యాలీని గ్రామంలో నిర్వహించారు బిడ్డ పుట్టిన గంటలోపే పాలిచ్చేలా తల్లికి సాయం చేయాలన్నదే వారోత్సవాల ఉద్దేశం అని అమ్మపాలు అమృతం నవజాత శిశువు ఆరోగ్యంగా పెరగడానికి తల్లిపాలు ఎంతగానో దోహదపడతాయి అని ప్రకృతి సిద్ధంగా లభించే పాలు బిడ్డకు ఎంతో మేలు చేస్తాయి అన్నారు తల్లి పాల ల్లో వివిధ రకాల పోషకాలుంటాయి అవి శిశువు పెరుగుదలకు ఉపకరిస్తాయి అన్నారుఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు నిర్మల,శారద,కళావతి,పద్మ,మాధవి, సరస్వతి, అనిత, సరోజ, హేమలత, వీరమ్మ, రుక్మిణి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## పొలం బాట పట్టిన ఎమ్మెల్యే కోరం కనకయ్య .

### రైతు కూలీ అక్క చెల్లమ్మలతో కలిసి ఎమ్మెల్యే సహపంక్తిభోజనం.



**తొలి సమయం, ఇల్లందు.ఆగస్టు, 01.**టేకులపల్లి మండలం పర్యాటనలో భాగంగా మధ్యాహన్నం భోజనం విరామ సమయంలో బేతంపుడి గ్రామంలో రోడ్డు వెంబడి పొలాలో నాటు వేసే రైతు కూలీ అక్క ,చెల్లమ్మల వద్ద కారు ఆపి వారితో కలిసి సంపక్తి భోజనం చేసి ,స్వయంగా పొలం లో నారు పీకి ,వరి నాటు వేసిన ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యులు కోరం కనకయ్య .

# పెబ్బేరు మండల కేంద్రంలో రేషన్ కార్డుల పంపిణీ

### వనపర్తి శాసనసభ్యులు తుడి మెగా రెడ్డి



**తొలి సమయం పెబ్బేరు ఆగస్టు 1** పెబ్బేరు మండల కేంద్రంలో సహారా ఫంక్షన్ హాల్ లో గ్రామ గ్రామాన రేషన్ కార్డుల జాతరఒకే రోజు 2014 రేషన్ కార్డుల పంపినీ పదేళ్లుగా ఒక్క రేషన్ కార్డు ఇవ్వని %దీ=ూ% కాంగ్రెస్ ప్రభుత్వం తోనే గ్రామీణ అభివృద్ధి సాధ్యంవనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డవనపర్తి నియోజకవర్గ పరిధిలోని పెబ్బేరు మండలంమున్సిపాలిటీకి సంబంధించి శు క్రవారం 2014 రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు .వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి పెబ్బేరు మండల కేంద్రం లో సహారా ఫంక్షన్ హాల్లో నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో 2014 మంది లబ్ధిదారులకు వనపర్తిశాసనసభ్యులు తూడిమేఘారెడ్డిఅందచేశారు. ఈ ఏర్పాటుచేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ గత 10 సంవత్సరాల %దీ=ూ% పాలనలో ఏ ఒక్కరికి కూడా రేషన్ కార్డు మంజూరు చేసిన పాపాన పోలేదని ఎమ్మెల్యే విమర్శించారు.

నేటి ఇందిరమ్మ రాజ్యంలో గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డుల పంపిణీతో గ్రామాల్లో పండగ వాతావరణం నెలకొందన్నారు.గ్రామ గ్రామాన వందల వేల సంఖ్యలో కొత్త రేషన్ కార్డులు మంజూరు అవ్వడంతో నిరుపేదలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు.ప్రభుత్వం నేడు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం, రేషన్ కార్డుల పంపిణీతో నిరుపేదలు గ్రామాలలో ఎంతో ఆనందంగా ఉన్నారన్నారు.వనపర్తి నియోజకవర్గం లో నాయకులు తనతో అభివృద్ధితో పోటీపడాలని అనవసరమైన విమర్శలు చేయకూడదని ఎమ్మెల్యే సూచించారు.

దాదాపు మరో 300 కోట్ల రూపాయల అభివృద్ధి పనులను త్వరలోనే చేపట్టబోతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.వనపర్తి నియోజకవర్గంలో గత 40 సంవత్సరాలలో లేని నికృష్ట పాలన గత పదివేలలో కొనసాగిందని, పదేళ్లలో కబ్జాలపై దృష్టి పెట్టారే తప్ప అభివృద్ధిపై పెట్టలేదని ఆయన విమర్శించారు.వనపర్తి నియోజకవర్గానికి నేను ఎమ్మెల్యే ఎలాగో కేటీఆర్ కూడా ఎమ్మెల్యే లేనని ఎమ్మెల్యే స్థాయి నాయకుడికి ముఖ్యమంత్రి సమాధానం ఇవ్వాల్సిన అవసరం లేదని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిపై ఎలాంటి చర్చకైనా తాము సిద్ధంగా ఉన్నామని ఎక్కడికైనా వస్తామని ఎమ్మెల్యే కేటీఆర్ కు నేరుగా సవాల్ విసిరారు.నేటి ఇందిరమ్మ రాజ్యంలో మహిళా సాధికారత కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఈ క్రమంలోనే మహిళలకు వడ్డీ లేని రుణాలు, మహిళా సంఘాల భాగస్వామ్యంతో ఆర్టీసి బస్సులు కొనుగోలు, పెట్రోల్ బంకుల ఏర్పాటు, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులుగా నియమించి ప్రధానోపాధ్యాయులకు సైతం హాజరు తీసుకునే పవర్ మహిళలకు ఇచ్చింది నేటి రేవంత్ సర్కార్ అని ఎమ్మెల్యే పేర్కొన్నరు. తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని, ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా పౌర శాఖ అధికారులు విశ్వనాథ్, పెబ్బేర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి, వైస్ చైర్మన్ విజయ్ వర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ గంధం రాజశేఖర్, వెంకట్ రాములు యాదవ్,రంజిత్ కుమార్, వెంకటేష్ సాగర్ ,దయాకర్ రెడ్డి, సురేందర్ గౌడ్,యాపార్ల రాం రెడ్డి, రమణ, సత్య రెడ్డి, రాములు యాదవ్, షకీల్, వేణు,లక్ష్మన్ వార్డ్ ఇంచార్జి లుమాజీ సర్పంచులు తాసిల్దారులు అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 23 24 తేదీల్లో తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలు

### రాష్ట్ర మహాసభల విజయవంత నీకై ఈనెల 6న ఆహ్వాన సంఘం ఏర్పాటు

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం బి నర్సారెడ్డి



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంఆగస్టు 1** సెప్టెంబర్ 23 24 తేదీలలో భద్రాచలం పట్టణంలో జరగనున్న తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ వర్కర్స్ అదర్ కన్స్ట్రక్షన్ యూనియన్ రాష్ట్ర మహాసభల విజయవంతనికై ఈనెల ఆరో తారీఖున జరగనున్న ఆహ్వాన సంఘం సనాత సమావేశానికి భవన నిర్మాణ కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం. బి నర్సారెడ్డి కార్మికులకు పిలుపునిచ్చారు. శు క్రవారం పట్టణంలోని పెయింటర్స్ బిల్డింగ్ ఆవరణలో జరిగిన పెయింటర్స్ జర్నలపాడు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ కార్మిక చట్టాల స్థానంలో కోడ్లను తీసుకొస్తుందని ఆరోపించారు. ఎన్నో వందల మంది కార్మికులు తమ ప్రాణాలను త్యాగం చేసి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని సైతం స్వస్తిపలికి 12 గంటల పని విధానాన్ని తీసుకొస్తున్నారని ఇప్పటికే మన పక్కన ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 12 గంటల పని విధానాన్ని కొనసాగిస్తుందని రేవంత్ రెడ్డి సర్కార్ సైతం 10 విధానాన్ని తీసుకొచ్చే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. సంఘటిత అసంఘటిత కార్మికులు మేలుకొని ఎనిమిది గంటల పని కోసం మరో పోరాటం చేయకపోతే కార్మికులపై పని భారం విపరీతంగా పెరిగిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. 8 గంటల పని విధానాన్ని కాపాడుకోకపోతే ముఖ్యంగా భవన నిర్మాణ కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై రాష్ట్ర మహాసభలో విస్తృతంగా చర్చించనున్నారని అన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన బిల్డింగ్ వర్కర్స్ రాష్ట్ర మహాసభలు భద్రాచలం పట్టణంలో జరగటం ఇదే మొదటి సారి అని అటువంటి మహాసభలను విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి కార్మికుడి పై ఉందని అన్నారు. రాష్ట్ర మహాసభలో విజయవంతం కోసం ఆహ్వాన సంఘాన్ని ఈనెల ఆరో తారీఖున ఏర్పాటు చేయనున్నామని ఆహ్వాన సంఘ సమావేశానికి ప్రతి కార్మికుడు విధిగా హాజరై రాష్ట్ర మహాసభల విజయవంతంలో భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం సిఐటియు జిల్లా అధ్యక్షులు కొలగాని బ్రహ్మాచారి మాట్లాడుతూ కార్మికులు ఎన్నో పోరాటాలు చేసే సాధించుకున్న వెల్ఫేర్ బోర్డును సైతం విధులు కేటాయించకుండా నిరుపయోగంగా మార్చి తుంగలో తొక్కుతున్నారని ఆరోపించారు. కార్మికుల సమస్యలపై రానున్న రోజుల్లో పోరాటాలను రాష్ట్ర మహాసభలలో రూపొందించబోతున్నామని ఎంతో ప్రతిష్టాత్మకమైన రాష్ట్ర మహాసభల విజయవంతానికి భవన నిర్మాణ కార్మికులు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెయింటర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే జాకీర్ వేణు సిఐటి నాయకులు నాగరాజు పెయింటర్స్ యూనియన్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# మహిళల భద్రతే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం : ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

### షీ టీమ్స్ మరియు ఏ హెచ్ టీ యూ కార్యాలయాల్ని సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్






**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 1** మహిళలలపై జరుగుతున్న నేరాలను అడ్డుకొని వారికి న్యాయం చేయడానికి వీలుగా ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ తరపున ఏర్పాటు చేసిన %ఃు+ఔూఔ% ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేకమైన విభాగమే షీ టీమ్స్ అని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలిపారు.ఈ రోజు కొత్తగూడెం పట్టణంలోని చుంచుపల్లిలో గల షీ టీమ్స్ మరియు ఏ హెచ్ టీ యూ కార్యాలయాలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ సందర్శించారు. ముందుగా షీ టీం మరియు ఏ హెచ్ టీ యూ కార్యాలయ పరిసరాలను పరిశీలించారు.మహిళలపై లైంగిక వేధింపులు,ర్యాగింగ్,ఈవ్ టీజింగ్,బ్లాక్మెయిలింగ్ మరియు ఇతర ఇబ్బందులు ఎదుర్కునే మహిళలు జిల్లా షీ టీమ్స్ ను నేరుగా సంప్రదించవచ్చని తెలిపారు.జిల్లా షీ టీమ్స్ ఫోన్ నంబరు 8712682131 కి ఫోన్ చేసి తమ సమస్యని తెలియజేసుకోవచ్చని అన్నారు.ఫిర్యాదు చేసిన వారి వివరాలు పూర్తిగా గొప్యంగా ఉంచబడతాయని అన్నారు.ఫిర్యాదు అందుకున్న వెంటనే నేరస్తుడిని షీ టీం కార్యాలయానికి కి పిలిచి వారి కౌన్సెలింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.పరిస్థితిని బట్టి నిందితుడిపై కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు.బాలికలకు,మహిళలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా నిర్భయంగా షీ టీమ్స్ ను సంప్రదించాలని తెలియజేసారు.జనాలు రద్దీగా ఉండే ప్రదేశాలలో,రైల్వేస్టేషన్,బస్టాండ్లు మరియు కళాశాలల వద్ద షీ టీమ్స్ సభ్యులు నిరంతరం సంచరిస్తూ ఆకతాయిల ఆగడాలను నిరోధిస్తూ మహిళలకు అండగా నిలవాలని సూచించారు.మానవ అక్రమ రవాణా చేసి వారి అవయవాలను విక్రయించడం,వారితో వెట్టిచాకిరీ చేయించడం,వ్యభిచారంలోకి లాగడం,బాల్య వివాహాలు చేయడం లాంటివి జరగకుండా ఏ హెచ్ టీ యూ సిబ్బంది భాద్యతగా పనిచేయాలని సూచించారు.ఇటువంటి నేరాలు జరగకుండా ఉండడానికి నిరంతరం జిల్లా మొత్తం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు.మఫ్టీ దుస్తులలో సంచరిస్తూ నేరాలు జరగడానికి అవకాశం ఉండే ప్రదేశాలలో ఏ హెచ్ టీ యూ మరియు షీ టీం సిబ్బంది నిరంతరం సంచరిస్తూ ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీం సీఐ రాము,ఏఎస్సై నాగయ్య,మరియు షీ టీం సభ్యులు మల్లికాంబ,రాంబాబులు పాల్గొన్నారు.

### నూతన ఆపరేషన్ థియేటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

### వనమహోత్సవంలో భాగంగా సిబ్బందితో కలిసి మొక్కలు నాటిన ఎమ్మెల్యే.



**తొలి సమయం, ఇల్లందు.ఆగస్ట్, 01.** ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి సిబ్బందితో కలిసి మొక్కలు నాటి,ఆసుపత్రిలో ప్రసూతి చెందిన మహిళ ల వద్ధకు వెళ్ళి అందిస్తున్న వైద్యం వివరాలు,వెలుసుబాటులు అడిగి తెలుసుకొని నూతనంగా ఏర్పాటు చేసిన నూతన ఆఫరేషన్ థియేటర్ను ప్రారంభించిన ఇల్లందు నియోజకవర్గం శాసన సభ్యులు కోరం కనకయ్య .వారి వెంట పాల్గోన్న ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు ,వారితో పాటు డిసిహెచ్స్ డాక్టర్ రవి బాబు,మెడికల్ సూపర్డెంట్ హర్షవర్ధన్,ఆర్ఎంఓలు రాంనివాస్,షకీర్,నర్సింగ్ సూపర్డెంట్ ఫర్జానా,సానిటేషన్ సూపర్వైజర్,జగధీష్,మండల పార్టీ అధ్యక్షులు పులి సైదులు,నాయకులు మాడుగుల సాంబమూర్తి,తాటి భిక్షం,మూతి క్రిష్ణ,హరిహర క్షేత్రం చైర్మెన్ గందె సదానందం తదితరులు పాల్గోన్నారు.

### ఎమ్మార్వో అనంతుల రమేష్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఇల్లందు ఆర్యవైశ్య మహాసభ సభ్యులు.




**తొలి సమయం, ఇల్లందు.ఆగస్ట్, 01.**నూతనంగా కారేపల్లి మండలం ఎమ్మార్వో గా బాధ్యతలు చేపట్టిన అనంతుల రమేష్ ని ఇల్లందు ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో సన్మానించి, పూల మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేష్ కుమార్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్, యువజన సంఘం అధ్యక్షుడు నరేంద్రుల అను, మొగరంపల్లి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### రొంపేడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పి .హెచ్.సి ముందు ప్రగతిశీల యువజన సంఘం (పి .వై .ఎల్ )ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం







**తొలి సమయం, ఇల్లందు.ఆగస్ట్, 01.**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలం రొంపేడ్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పి. హెచ్.సి ముందు ప్రగతిశీల యువజన సంఘం పి. వై. ఎల్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

రొంపేడ్ సర్పంచ్ అజ్మీరా శంకర్ అధ్యక్షతన జరిగిన ఆందోళన కార్యక్రమం లో ప్రగతిశీల యువజన సంఘం పి . వై.ఎల్ రాష్ట్ర నాయకుడు మోతిలాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర%శీ% లో ప్రభుత్వ ఆసుపత్రి లో వందల సంఖ్యలో డాక్టర్, ఎ. ఎన్.ఎం, నర్సింగ్, ల్యాబ్ టెక్నీషియన్, పార్మాసిస్ట్ పోస్టులు ఖాళీ గా ఉన్నాయి అని, సరైన సౌకర్యం లేదు అని, కాంట్రాక్టు పద్ధతి లో విధులు నిర్వాహిస్తున్నారని, పేద ప్రజల కు ప్రభుత్వం నాణ్యమైన వైద్యం అందించడం లో విఫలం అయింది అని, ప్రయివేట్ హాస్పిటల్ కు వెళ్లి లక్షల వైద్యం కోసం అప్పులు అయి ఆస్తులు అమ్ముకుంటున్నారు అని, ప్రభుత్వం వెంటనే వర్ష కాలం ప్రారంభం అయ్యో సమయం లో టైపాయిడ్, మలేరియా, డెంగీ లాంటి విశ జ్వరాల తో బాధ పడుతున్నారని, పాము, కుక్క కాటు వ్యాక్సిన్ అందుబాటులో ఉండాలని, ప్రభుత్వం వెంటనే స్పందించి వైద్య రంగంలో ఖాళీ గా పోస్ట్ లు వెంటనే భర్తీ చేయాలనీ లేకుంటే ప్రగతిశీల యువజన సంఘం పి.వై.ఎల్ ఆధ్వర్యంలో రాష్ట్ర వైద్య శాఖ మంత్రి ని ముట్టడిస్తామని తెలపారు.

### నూతన సిఐని మర్యాదపూర్వకంగా కలిసిన జర్నలిస్టులు.




**తొలి సమయం, ఇల్లందు.ఆగస్టు, 01.**ఇల్లందు పట్టణ నూతన సిఐగా పదవి బాధ్యతలు స్వీకరించిన తాటిపాముల సురేష్ ను బుగ్గవాగు బ్రిడ్జి సమీపంలో గల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. కలం బహుకరణ చేసి శుభాకాంక్షలు చెప్పారు శాలువాతో సిఐని సన్మానించారు ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసచారి, ఉపాధ్యక్షుడు శశి ,కోశాధికారి కాపు సురేష్ ,ప్రధాన కార్యదర్శి సలీం ,సభ్యులు పొడుగు రాంబాబు, దనకొండ రవి ,వెంకటేష్, సూరజ్ ,యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## దేవదాయ శాఖ డైరెక్టర్ ను కలిసిన పెద్దమ్మతల్లి పాలకమండలి





**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 1**కొత్తగూడెం పాల్వంచ పెద్దమ్మతల్లి దేవాలయ పాలకమండలి సభ్యులు, ఈఓ తో కలిసి దేవదాయ శాఖ డైరెక్టర్ ను కలిసి పలు సమస్యల పరిష్కారం కోసం వినతిపత్రం అందించారు. ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించాలని, సిబ్బంది వేతనాల పెంపుతో పాటుగా అదనపు సిబ్బంది నియామకం తదితర అంశాలతో కూడిన వినతి పత్రం అందించిన పెద్దమ్మతల్లి గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరావు పలు అంశాలపై దేవాదాయ డైరెక్టర్ తో చర్చించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ను పాలకమండలి సభ్యులు, ఈఓ శాలువాతో సత్కరించి ఆలయ జ్ఞాపికను అందించారు. పాలకమండలి చైర్మన్ వెంట ఆలయ ఈఓ రజని, పాలకమండలి డైరెక్టర్లు చీకటి కార్తీక్, పెండ్లి రామిరెడ్డి, చెవ్ గాని పాపారావు, మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రేమ్ పాల్గొన్నారు.

## లిఅశ్వాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేసిన అడిషనల్ డిఎంహెచ్ఓ



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం ఆగస్టు 1**
అశ్వాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అడిషనల్ డీఎంహెచ్ఓ డా సైదులు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా అన్ని రకాల ఆసుపత్రి రికార్డులను పరిశీలించారు. నేషనల్ హెల్త్ ప్రోగ్రాం ల అన్ని ఇండికేటర్లలో 100% అచీవ్మెంట్ సాధించాలని ఆదేశించడం జరిగింది.సీజనల్ వ్యాధుల దృష్ట్యా అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని, మలేరియా డెంగ్యూ ప్రభావిత ప్రాంతాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని, అదేవిధంగా ఆశాల సహాయంతో ప్రతి రోజు రాపిడ్ ఫీవర్ సర్వే ప్రతి గ్రామంలో నిర్వహించాలనీ ఆదేశించడం జరిగింది. అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవాల సంఖ్యను పెంపొందించాలని ఆస్పత్రి సిబ్బందికి తగిన సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో అశ్వాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారులు డా. సంకీర్తన, డా. శివ కుమార్, పాయం శ్రీను , హెచ్ ఈ ఒ లింగా నాయక్,మరియు పి హెచ్ సీ సిబ్బంది పాల్గొన్నారు

## వసతి గృహ అధికారులకు, వ్యక్తిగత పరిశు భ్రత, భోజనము తయరీ మెలకువల శిక్షణ..



**తొలి సమయం, మహబూబాబాద్ ఆగష్టు 1:** సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వసతి గృహాల్లో అధికారులకు, నాలుగో తరగతి సిబ్బందికి వ్యక్తిగత శుభ్రత భోజనము తయారు చేయుటలో మెలకువలపై అవగాహన సదస్సు నిర్వహించారు . సదస్సుకు వైద్య ఆరోగ్య శాఖ ద్వారా కొప్పు ప్రసాదు, రాజు,మెడికల్ ఆఫీసర్ మౌనిక గారు హాజరై వైద్య ఆరోగ్యం పై వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించారు అదేవిధంగా ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ ద్వారా మహిళ సాధికారత, చైల్డ్ లైన్ ద్వారా జరిగే కార్యక్రమాలు సఖి కేంద్రాల ద్వారా జరిగే కార్యక్రమాలు మరియు మహిళలకు ఉండబడినటువంటి పథకములను వివరించారు మరియు జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎం. నరసింహ స్వామి ,ముఖ్య అతిథిగా పాల్గొని వసతి గృహ అధికారులకు మరియు సిబ్బందికి వసతి గృహాలలో పిల్లలకు భోజనము, త్రాగునీరు, పిల్లల వ్యక్తిగత శుభ్రత, సిబ్బంది వ్యక్తిగత శుభ్రత, భోజనము వండి వడ్డించడంలో ఎలా ఉండాలో వివరించడం జరిగినది ఇట్టి కార్యక్రమానికి వసతి గృహ అధికారులు, 4వ తరగతి సిబ్బంది హాజరైనారు.

### సిల్వర్ మెడల్ కుజిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ ఎంపిక..

తొలి సమయం, మహబూబాబాద్ ఆగష్టు1: 2024 ,జులై, ఆగస్టు, సెప్టెంబర్ నెలలో నిర్వహించిన సంపూర్ణత అభియాన్ కార్యక్రమం లో భాగంగా 1: మొదటి త్రైమాసికంలో ఎ ఎన్ సి కోసం నమోదు చేసుకున్న గర్భిణీ స్త్రీల శాతం 100%. 2: బ్లాక్‌లో లక్ష్యంగా ఉన్న జనాభాతో పోలిస్తే డయాబెటిస్ కోసం పరీక్షించబడిన వ్యక్తుల శాతం 100% 3: బ్లాక్‌లో లక్ష్యంగా ఉన్న జనాభాతో పోలిస్తే రక్తపోటు కోసం పరీక్షించబడిన వ్యక్తుల శాతం 100%4: ఐసిడిఎస్ కార్యక్రమం కింద క్రమం తప్పకుండా అనుబంధ పోషకాహారం తీసుకుంటున్న గర్భిణీ స్త్రీల శాతం, ఆరోగ్య కార్డుల శాతం 6: బ్లాక్ మొత్తం ఎస్ జి టీ లకు వ్యతిరేకంగా రివాల్వింగ్ ఫండ్ పొందిన ఎస్ జి టీ ల శాతం, అగ్రికల్చర్ థీమ్స్, సోషల్ డెవలప్మెంట్ థీమ్స్ లలో జిల్లాలోని గంగారం మండలం ఆరు పారామీటర్లలో ఉత్తమ ప్రతిభ కనబరచి 5 సంతృప్తమైన సూచికలను సాదించినందులకు గాను రాష్ట్ర స్థాయిలో నీతి ఆయోగ్ సంస్థ సిల్వర్ మెడల్ ప్రకటించింది, అందుకుగాను “గౌరవ తెలంగాణ గవర్నర్ గారి అధ్యక్షతన సంపూర్ణ అభియాన్ సమ్మాన్ సమరోహ్ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి అవార్డుల ప్రధానోత్సవం ఆగష్టు 2 వ తేదీ సాయంత్రం 4 గంటలకు హైదరాబాద్ లోని రాజ్ భవన్ లోని ప్రజా దర్బార్ హాల్ లో జరుగే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొని అట్టి అవార్డును స్వీకరిస్తారు

# గత పది సంవత్సరాల కల నెరవేరబోతుంది- ఎమ్మెల్యే జారె





**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట ఆగస్టు 1**
తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న సమయంలో గడిచిన కాలంలో ఏ ఒక్క అర్హుడికైనా కొత్త రేషన్ కార్డులు మంజూరు కాలేదు ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నిజంగా అర్హులైన పేద కుటుంబాలకు న్యాయం చేస్తూ కొత్త రేషన్ కార్డులను మంజూరు చేస్తోంది
ఈ నేపథ్యంలో అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కొత్తగా మంజూరైన రేషన్ కార్డులను లబ్ధిదారులకు స్వయంగా పంపిణీ చేశారు ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తుంది ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ మరియు పలు శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

# జిల్లాలో యూరియా కొరత లేదు....

### యూరియా పక్కదారి పట్టకుండా చూడాలి....

### సరైన ఆధారాలు లేకుండా యూరియా సరఫరా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం...

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.





**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 1**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో యూరియా కొరత లేదని, రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్పష్టం చేశారు. శుక్రవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో వ్యవసాయ, సహకార శాఖ మరియు సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో యూరియా నిల్వలు, సరఫరా, వినియోగ పరిస్థితులపై విస్తృతంగా చర్చించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో తగినంత యూరియా నిల్వలు ఉన్నాయని, పంటల సాగుకు అవసరమైనంత సరఫరా చేయడానికి పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. రైతులు అవసరానికి మించి యూరియాను కొనుగోలు చేయడం వల్ల కృత్రిమంగా డిమాండ్ పెరిగినట్టు కనిపిస్తోందని, దీని వల్ల అయోమయ పరిస్థితులు ఏర్పడుతున్నాయని వివరించారు. యూరియాను పంటల సాగుకు కాకుండా ఇతర అవసరాల కోసం మళ్లించరాదని, అలా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. యూరియా సరఫరాపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, ఏ ఒక్కరు కూడా దుర్వినియోగానికి పాల్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.

యూరియా పంపిణీ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని, ప్రతి సప్లై ఆధార్ నెంబర్ ఆధారంగా నమోదు కావాలని కలెక్టర్ సూచించారు. ఆధారాలు లేకుండా యూరియా సరఫరా చేసిన అధికారులపై తగిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులకు అవసరమైనంత మేరకు మాత్రమే యూరియా ఇవ్వాలని, నిల్వలు నిరంతరం తనిఖీ చేస్తూ సంబంధిత నివేదికలు సమర్పించాలని సూచించారు.

రైతులు యూరియాకు బదులుగా నానో యూరియా ఉపయోగించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు . నానో యూరియా వినియోగం వల్ల ఖర్చు తగ్గుతుందని, నేల ఫలవంతత పెరుగుతుందని, పర్యావరణానికి హానికరం కలగదని చెప్పారు. నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామస్థాయిలో రైతు వేదికలు, ఫీల్డ్ డెమోల్లో నానో యూరియా ప్రయోజనాలను వివరించాలని, నానో యూరియా వినియోగాన్ని పెంపొందించాలన్నారు. ఈ సీజన్‌లో 1000 ఎకరాల మునగ సాగు లక్ష్యంగా పెట్టుకోవాలని, ఈ పంట ద్వారా రైతులకు తక్కువ ఖర్చుతో మంచి ఆదాయం లభిస్తుందన్నారు. మునగ సాగుపై రైతులకు విస్తృత అవగాహన కల్పించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో ప్రచారం చేపట్టాలన్నారు.

అజోల్ల పెంపకం, బయోచార్ తయారీ వంటి పర్యావరణహిత చర్యలు రైతులకు విస్తృతంగా పరిచయం చేయాలని, ఇవి పంటల ఉత్పాదకత పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని కలెక్టర్ తెలిపారు. అజోల్ల వల్ల పశుగ్రాస సమస్యకు పరిష్కారం దొరకడమే కాకుండా, మట్టిలో మైక్రోబయాలజికల్ జీవ క్రియలు మెరుగవుతాయని వివరించారు. బయోచార్ వాడకం వల్ల నేలలో తేమ నిల్వ పెరిగి, దిగుబడి పెరుగుతుందని వెల్లడించారు.

ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, డీఎస్ఓ అవధాని శ్రీనివాసరావు, డిపిడి ఆత్మ బి. సరిత, మార్క్ఫెడ్ డిఎం సునీత, సొసైటీ సీఈఓలు, వ్యవసాయ శాఖ ఏ డి ఏ లు, ఏవోలు మరియు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా జరిగిన వనమహోత్సవం





### ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే జారె

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట ఆగస్టు 1**
అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణలి గండుగులపల్లిలో,నిర్వహించిన వనమహోత్సవంలో పాల్గొన్నారు అశ్వారావుపేట ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో అధికారులు కాంగ్రెస్ నాయకులతో కలిసి మొక్కలు నాటారు ఈ సందర్భంగా మాట్లాడుతూప్రతి ఇంటి ముందు ఒక్క మొక్క నాటి సంరక్షించి పెద్ద చెట్టుగా పెంచితే పచ్చదనం పెరుగుతుందన్నారు
పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటడం ప్రతి పౌరుడి బాధ్యతగా భావించాలన్నారు భవిష్యత్ తరాలకు శుభ్రమైన వాతావరణం అందించాలిని వాతావరణ మార్పులు ఎదుర్కొనాలంటే ప్రకృతిని సంరక్షించాల్సిన అవసరం మనందరి మీద ఉందన్నారు ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ అటవీ శాఖ మరియు వివిధ శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర యువజన నాయకుని జన్మదిన సందర్భంగా పండ్లు పంచిన యువ నాయకులు



**తొలి సమయం నెల్లికుదురు ఆగస్టు 1.** మాజీ కేంద్ర మినిస్టర్ మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ గారి తనయుడు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుల బడుగు బలిన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర యువజన నాయకుడు పోరిక సాయి శంకర్ జన్మదిన సందర్భంగా నెల్లికుదురు మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్లు పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెరుమాండ్ల జగన్, దర్శనం ప్రశాంత్, వరిపల్లి రాజశేఖర్, గు దేవేందర్, ఎస్.కె ఆసిఫ్ ఖాన్, మహేష్, శీను, తదితరులు పాల్గొన్నారు.

## దానిమ్మ ఆకుల నీళ్లను రోజూ తాగితే ఎన్నో లాభాలు.. అనేక వ్యాధులను నయం చేసుకోవచ్చు..

దానిమ్మ పండ్లు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ లభిస్తాయి. చూసేందుకు ఈ పండ్లు ఎంతో ఆకర్షణీయంగా ఉంటాయి. చాలా మంది ఈ పండ్లను ఎంతో ఇష్టంగా తింటుంటారు. అయితే దానిమ్మ పండ్లు మాత్రమే కాదు, దానిమ్మ ఆకులు కూడా ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ఎ దానిమ్మ పండ్లు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ లభిస్తాయి. చూసేందుకు ఈ పండ్లు ఎంతో ఆకర్షణీయంగా ఉంటాయి. చాలా మంది ఈ పండ్లను ఎంతో ఇష్టంగా తింటుంటారు. అయితే దానిమ్మ పండ్లు మాత్రమే కాదు, దానిమ్మ ఆకులు కూడా ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ఈ ఆకుల్లో ఎన్నో ఔషధ విలువలు ఉంటాయి. దానిమ్మ ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగుతుంటే ఎంతో లాభం కలుగుతుందని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. ఈ నీళ్లను తాగడం వల్ల పలు వ్యాధులను నయం చేసుకోవచ్చని అంటున్నారు. దానిమ్మ ఆకుల్లోనూ పోషకాలు అధికంగా ఉంటాయి. ఇవి మనకు పోషణను అందించడంతోపాటు రోగాల నుంచి బయట పడేలా చేస్తాయి. దానిమ్మ ఆకుల నీళ్లను రోజూ ఒక కప్పు మోతాదులో తాగినా అద్భుతమైన ప్రయోజనాలు కలుగుతాయని అంటున్నారు. దా ని మ్మ ఆ కు ల నీ జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ఈ ఆకుల్లో ఉండే సమ్మేళనాలు పొట్టలో ఉండే అసౌకర్యాన్ని తొలగిస్తాయి. కడుపు నొప్పి నుంచి బయట పడేలా చేస్తాయి. ఈ ఆకులతో తయారు చేసిన నీళ్లను తాగితే విరేచనాలు తగ్గుతాయి. అజీర్తి, గ్యాస్ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. దానిమ్మ ఆకుల నీళ్లను తాగడం వల్ల ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. దీంతో నిద్ర చక్కగా పడుతుంది. రాత్రి పూట పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. దానిమ్మ ఆకుల్లో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఈ ఆకులు యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ మైక్రోబియల్ గుణాలను కూడా కలిగి ఉంటాయి. అందువల్ల ఈ ఆకులతో తయారు చేసిన నీళ్లను తాగితే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. ముఖ్యంగా సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు, గొంతు నొప్పి వంటి సమస్యలు తగ్గిపోతాయి. దానిమ్మ ఆకుల్లో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ ఆకులతో పేస్ట్‌ను తయారు చేసి రాస్తుంటే చర్మంపై కలిగే అసౌకర్యం, దురద, గజ్జి, తామర, మొటిమలు వంటి చర్మ సమస్యలు తగ్గుతాయి. చర్మం వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది. చర్మంపై ఉండే ఎరుపుదనం పోతుంది. దానిమ్మ ఆకుల నీళ్లను తాగడం వల్ల శరీరంలోని టాక్సిన్లు బయటకు పోతాయి. దీంతో కణాలు పునరుత్తేజం చెందుతాయి. ముఖ్యంగా చర్మం మృదువుగా మారి కాంతివంతంగా ఉంటుంది. యవ్వనంగా కనిపిస్తారు. ఈ ఆకుల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులు తగ్గిపోతాయి. దీంతో క్యాన్సర్, గుండె పోటు వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఈ ఆకులతో తయారు చేసిన నీళ్లను తాగుతుంటే షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. ప్రీ డయాబెటిస్ లేదా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి ఈ నీళ్లు మేలు చేస్తాయి. రోజూ ఈ నీళ్లను తాగుతుంటే షుగర్‌ను అదుపులో ఉంచుకోవచ్చు. దానిమ్మ ఆకులతో నీళ్లను తయారు చేసిన తరువాత గోరు వెచ్చగా ఉన్నప్పుడు సేవించాలి. అవసరం అనుకుంటే రుచి కోసం తేనె, నిమ్మరసం కలుపుకోవచ్చు. గర్భిణీలు, పాలిచ్చే తల్లులు ఈ నీళ్లను తాగకూడదు. చిన్నారులకు ఈ నీళ్లను తాగించకూడదు. అలర్జీలు ఉన్నవారు కూడా ఈ నీళ్లను తాగడం మంచిదికాదు. దానిమ్మ ఆకులు చాలా శుభ్రంగా ఉండేవి తీసుకుని నీళ్లను తయారు చేసుకోవాల్సి ఉంటుంది. ఇలా ఈ నీళ్లను తాగితే అనేక లాభాలను పొందవచ్చు.

## రోజూ 2 సార్లు తులసి ఆకుల నీళ్లను తాగండి.. చెప్పలేనన్ని లాభాలు కలుగుతాయి..!

వర్షాకాలంలో అధిక శాతం మందికి సీజనల్ వ్యాధులు వస్తుంటాయి. దగ్గు, జలుబు, ముక్కు దిబ్బడ వంటి సమస్యలతోపాటు జ్వరాలు కూడా వస్తుంటాయి. కొన్ని దోమలు కుట్టడం వల్ల వస్తే మరికొన్ని కలుషిత ఆహారం, నీళ్ల వల్ల వస్తాయి. ముఖ్యంగా డెంగీ, మలేరియా, టైఫాయిడ్ వంటి జ్వరాలు ప్రబలుతుంటాయి. వీటికి గాను డాక్టర్లు ఇచ్చే మందులను వాడుతూ ఆహారం విషయంలో జాగ్రత్తలను పాటించాలి. దీంతో వ్యాధుల నుంచి త్వరగా కోలుకుంటారు. అయితే రోగ నిరోధక శక్తి అధికంగా ఉంటే ఈ సమస్యల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండవచ్చు. ఇమ్యూనిటీ పవర్‌ను పెంచేందుకు గాను తులసి ఆకులు ఎంతగానో పనిచేస్తాయి. ఆయుర్వేదంలో తులసి ఆకులకు ఎంతగానో ప్రాధాన్యతను కల్పించారు. తులసి ఆకులతో తయారు చేసే నీళ్లను తాగడం వల్ల ఎన్నో లాభాలు కలుగుతాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు.

ఒకపాత్రలో కొన్ని నీళ్లను తీసుకుని అందులో కొన్ని తులసి ఆకులను వేసి మరిగించాలి. నీరు బాగా మరిగిన తరువాత వడకట్టి అందులో కొద్దిగా తేనె కలిపి తాగాలి. ఇలా తులసి ఆకుల నీళ్లను రోజుకు 2 సార్లు తాగితే అనేక ప్రయోజనాలను పొందవచ్చు. తులసి ఆకుల్లో అడాప్టోజెనిక్ గుణాలు ఉంటాయి. అందువల్ల ఈ ఆకులతో నీళ్లను తయారు చేసి తాగితే ఒత్తిడి తగ్గుతుంది. కార్టిసాల్ అనే ఒత్తిడి హార్మోన్ స్థాయిలు తగ్గుతాయి. దీంతో ఆందోళన నుంచి బయట పడతారు. మూడ్ మారుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. డిప్రెషన్, ఆందోళన ఉన్నవారు రోజూ ఈ నీళ్లను తాగుతుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. తులసి ఆకుల్లో అనేక రకాల యాంటీ ఆక్సిడెంట్లు, ఎసెన్షియల్ ఆయిల్స్ ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. దీంతో శరీరం ఫ్రీ ర్యాడికల్స్‌కు వ్యతిరేకంగా పోరాడుతుంది. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. ఇన్‌ఫెక్షన్లు తగ్గిపోతాయి. ముఖ్యంగా సీజనల్‌గా వచ్చే దగ్గు, జలుబు, ముక్కు దిబ్బడ తగ్గడంతోపాటు జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు. తులసి ఆకులు జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో ఎంతగానో సహాయం చేస్తాయి. ఈ ఆకులతో నీళ్లను తయారు చేసి తాగితే పలు జీర్ణాశయ ఎంజైమ్‌ల ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో మనం తిన్న ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. అలాగే కడుపు ఉబ్బరం, అజీర్తి, గుండెల్లో మంట నుంచి ఉపశమనం లభిస్తుంది. పొట్టలో ఏర్పడిన అసౌకర్యం తొలగిపోతుంది. తులసి ఆకుల్లో యాంటీ మైక్రోబియల్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ, ఎక్స్‌పెక్టోరెంట్ గుణాలు ఉంటాయి. అందువల్ల ఇవి శ్వాసకోశ సమస్యలకు అద్భుతంగా పనిచేస్తాయి. ఈ ఆకుల నీళ్లను తాగుతుంటే శ్వాస నాళాల్లో, గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం కరిగిపోతుంది. గాలి సరిగ్గా ఆడుతుంది. బ్రాంకైటిస్, ఆస్తమా నుంచి ఉపశమనం లభిస్తుంది.

# ప్రజల ఆరోగ్యం, విద్యార్థుల విద్య పై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో



**మహబూబాబాద్,ఆగస్ట్.01** శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పోలి చిన్నగూడూరు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను, సిబ్బంది హాజరు వివరాలను, క్షేత్రస్థాయిలో ఆరోగ్య సర్వే, నివేదికల రిజిస్టర్లను తనిఖీ చేసి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా సెంటర్ పరిధిలోని సిబ్బంది ప్రతిరోజూ ప్రతి ఇంటికి తిరుగుతూ ఆరోగ్య సర్వే నిర్వహించి, వారి యొక్క వివరాలను సేకరించాలని అవసరం ఉన్నచోట వైద్య శిబిరాలను నిర్వహించాలని సీజన్కు అనుగుణంగా మందులను సిద్ధంగా ఉంచుకోవాలని ఎలాంటి ప్రతికూల పరిస్థితులు నైనా ఎదుర్కోవడానికి వైద్య సిబ్బంది సిద్ధంగా ఉండాలని సూచించారు.

ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ వివరాల రిజిస్టర్ ను తనిఖీ చేసి చికిత్స పొందుతున్న వారితో స్వయంగా మాట్లాడారు. ప్రభుత్వం పేదలకు, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, మాత శిశు మరణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, ఆరోగ్యానికి సంబంధించిన ప్రతి కార్యక్రమాలను షెడ్యూలు ప్రకారం నిర్వహించాలని సూచించారు. పి.హెచ్.సి ప్రతి పాటశాల, హాస్టళ్ళ లోని విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులపై అలెర్ట్ గా ఉండాలని అన్నారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న విద్యా, ఆహారం తదితర అంశాలపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు హెల్త్ ఎడ్యుకేషన్ న్యూట్రిషన్ లపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి అందుకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగానే జిల్లాలో ప్రత్యేక అధికారులను నియమించి పర్యవేక్షించి నివేదికలను కోరడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం కల్పించిన డైట్ మెనూ ప్రకారం ప్రతి ఒక్కరికి పరిశుభ్రమమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. హాస్పిటల్, పాఠశాల ఆవరణలలో క్రమం తప్పకుండా సానిటేషన్ నిర్వహిస్తూ ఉండాలని, సూచించారు. ప్రభుత్వ బడుల్లో గణనీయంగా విద్యార్థుల అడ్మిషన్లు, హాజరు శాతం పెరిగినందున అందుకు అనుగుణంగా వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని పాఠశాల ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థుల యొక్క సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని అన్నారు

# గాంధీ భవన్‌లో ప్రజావాణి లో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి




### - ప్రజల సమస్యలపై తక్షణమే స్పందన

**తొలి సమయం తొర్రూర్ ఆగస్టు 01** హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా విని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన విశిష్ట కార్యక్రమం. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పౌరుల వినతులను ఆత్మీయంగా స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలు, ఫిర్యాదులు, అభ్యర్థనలతో స్వయంగా ఎదురుగా వచ్చి మాట్లాడిన సమయంలో, వారు ఓర్పుతో వినటమే కాక, కొన్ని విషయంలో అక్కడికక్కడే సంబంధిత శాఖల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడారు. ప్రతి ఒక్క పౌరుడి సమస్యను గౌరవంతో తీసుకుంటాం. అధికార యంత్రాంగం స్పందించకపోతే, ప్రజలు తమ హక్కుల కోసం ఎక్కడైనా అడగవచ్చు. ప్రజలతో కలసి ఉండటం, వారి అవసరాలకు సహకరించడం నా బాధ్యత అని ఎమ్మెల్యే తెలిపారు.. ఈ కార్యక్రమం ద్వారా పలువురు ప్రజలు తమకు ఉన్న భూ సమస్యలు, పెండింగ్ పింఛన్లు, రేషన్ కార్డులు, ఆరోగ్య సమస్యలు వంటి అంశాలపై వినతులు సమర్పించారు. ఎవరూ భయపడకుండా, నేరుగా ప్రజాప్రతినిధులకు తమ సమస్యలు తెలియజేసే అవకాశం ప్రజావాణి కార్యక్రమం ద్వారా లభిస్తోందని యశస్విని రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గాంధీ భవన్ సిబ్బంది, మరియు వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతీ వినతిని నిర్లక్ష్యం చేయకుండా పరిష్కారం కోసం అనుసంధానం జరగాలనే దృష్టితో ఈ కార్యక్రమాల్లో నిర్వహించారు..

ఈ కార్యక్రమం ప్రజల్లో విశ్వాసాన్ని పెంచినట్టు, కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన ఉన్నదన్న బలమైన సందేశాన్ని పంపినట్టు పర్యవేక్షకులు అభిప్రాయపడ్డారు..

# శ్రీరంగాపురం మండల కేంద్రంలో రేషన్ కార్డులు పంపిణీ చేసిన స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి





**తొలి సమయం శ్రీరంగాపూర్ ఆగస్టు 1** శుక్రవారం వనపర్తి నియోజకవర్గంలోని శ్రీరంగాపూర్ మండలానికి సంబంధించి సర్వ వర్గ సాముహిక భవనంలో నిర్వహించిన తెల్ల రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో వనపర్తి శాసన సభ్యులు తూడి మెఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డుల గురించి ప్రజలు 10 సంవత్సరాలు ఎదురు చూసారని కానీ గత పాలకులు ఇవ్వలేకపోయారని విమర్శించారు. పది సంవత్సరాల్లో గత పాలకులే లబ్ధి పొందారు తప్ప ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. 10 సంవత్సరాల నుండి కొత్త రేషన్ కార్డులు లేక పెళ్లి అయిన వారి పేర్లు, పిల్లల పేర్లు రేషన్ కార్డుల్లో చేర్పించకపోవడంతో లబ్ధిదారులు చాలా నష్టపోవడం జరిగిందని అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు ప్రజలకు అవసరమైన అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించడం జరిగింది అన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే సిలిండర్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ రెండు పథకాల్లో కొంత సాంకేతిక సమస్య వల్ల కొంతమందికి లబ్ధి చేకూరడం లేదని త్వరలోనే సమస్యను పరిష్కరించి అర్హులందరికీ లబ్ధి చేకూరుస్తామన్నారు. నిరుపేద ప్రజల సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు ఇస్తుందన్నారు. పార్టీలకతీతంగా పారదర్శకంగా అర్హులైన వారికి ప్రతి నియోజకవర్గంలో 3500 ఇళ్ళు మంజూరు చేసి ఒక్కో ఇంటికి రూ. 5.00 లక్షలు లబ్ధిదారుల ఖాతాల్లో జమచేయడం జరుగుతుందన్నారు. ఇప్పుడు రాని వారికి రెండవ దఫా మళ్ళీ ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని మహిళలకు 360 కోట్లు వడ్డీ లేని రుణాలు అందజేయడం జరిగింది. రైతు భరోసా, రైతు రుణమాఫీ తదితర పథకాలు అమలు చేసినట్లు తెలిపారు. రెండు లక్షల రూపాయల వరకు ఉన్న రైతుల రుణాలను 21 వేల కోట్లతో రైతు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. రైతులు పండించిన పంటను మద్దతు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేసిందన్నారు. నిరుద్యోగ యువతకు 65 వేల ఉద్యోగాలు, ప్రైవేట్ రంగంలో లక్ష ఉద్యోగాలు కల్పించడం జరిగిందన్నారు. శ్రీరంగాపూర్ మండలంలో 345 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు తెలిపారు. కొత్తగా పేర్లు చేర్చిన రేషన్ కార్డుదారులతో కలిపి 2152 మందికి లబ్ధిచేకురనున్నట్లు తెలిపారు. వనపర్తి జిల్లాలో 32,942 మందికి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు తెలిపారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి నెలకు 6 కిలోల చొప్పున ఉచిత సన్న బియ్యం అందజేస్తున్నట్లు తెలిపారు. ఎన్నో రోజుల నుండి ఎదురుచూస్తున్న రేషన్ కార్డు లబ్ధిదారులు కల కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చుతుందన్నారు. రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ అని ఎవరికైనా ఇప్పుడు మంజూరి కానీ పక్షంలో తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఎస్సీ వర్గీకరణ చేసి ఆర్డినెన్స్ చేసి అమలు చేయడం జరుగుతుంది. రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేపట్టిన పాద యాత్ర సందర్భంగా కులగణన చేయించాలి అనే సూచనలతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ . రేవంత్ రెడ్డి 1.4 లక్షల మంది ఉద్యోగులతో కులగణన చేయించి బి.సి లకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ఆర్డినెన్స్ పాస్ చేసి గవర్నర్ కు పంపడం జరిగిందన్నారు. బి.సి రిజర్వేషన్ బిల్లుకు కేంద్రం అడ్డంకులు సృష్టించి ఆమోదం తెల్పడం లేదన్నారు. దీనికొరకు త్వరలో డిల్లి వెళ్ళి కేంద్ర మంత్రులతో మాట్లాడి ఒప్పిస్తామని, ఒక వేళ ఒప్పుకోకుంటే జంతర్ మంతర్ వద్ద ధర్నాలు చేస్తామని చెప్పారు.

ధరణినీ అడ్డం పెట్టుకొని గత పాలకులు రాష్ట్రంలో 18 లక్షల ఎకరాలు భూ కబ్జాలకు పాల్పడ్డారని, భూభారతి చట్టం ద్వారా వాటినీ తిరిగి స్వాధీనం చేసుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. రంగ సముద్రం దగ్గర టూరిజం శాఖ ద్వారా పార్కు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. దేవాలయం వద్ద తేరు గుంజెటపుడు ఇబ్బందుల లేకుండా రోడ్డు పనులు చేయించేందుకు నిధులు మంజూరు చేయిస్తున్నట్లు తెలిపారు. 21 కోట్ల నిధులతో శ్రీరంగాపూర్ లో ఇరిగేషన్ పనులు చేయించనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం అనేది ఒక బృహత్తర కార్యక్రమంగా అభివర్ణించారు. ఎన్నో రోజుల నుండి పేద ప్రజలకు రేషన్ కార్డులు జారీ కాలేదన్నారు. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న పేద ప్రజల కొత్త రేషన్ కార్డుల కల ప్రభుత్వం నెరవేర్చిందని, కొత్త రేషన్ కార్డులతో పాటు ఇప్పటికే ఉన్న పాత రేషన్ కార్డులలో కొత్తగా వచ్చిన వారి కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేసి ఆధునీకరించడం జరిగిందని తెలిపారు. కొత్త రేషన్ కార్డులతో పాటు రేషన్ కార్డు ఉన్నవారికి ఒక్కొక్కరికి నెలకు 6 కిలోల చొప్పున సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇప్పుడు కార్డులు పొందిన వారు రేషన్ షాపులో మూడు నెలల బియ్యం తీసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రమణ్యం , జిల్లా సివిల్ సప్లై అధికారి కాశీ విశ్వనాథ్, తహసిల్దారు రాజు, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు, రేషన్ కార్డు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు